విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శుక్రవారం 03 జనవరి 2025 | 8 పేజీలు

సీఎంకు జ్ఞానాన్ని ప్రసాదించండి

-ఎన్టీఆర్ విగ్రహానికి వలంటీర్ల వినతి

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్నికల్లో వలంటీర్లకు ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబునాయుడు నిలబెట్టుకునే బుద్ధిని ప్రసాదించమని ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు కోరారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం విజయవాడ కృష్ణా హోటల్ సెంటర్‌లో వలంటీర్లు ఎన్టీఆర్ విగ్రహాన్ని కడిగి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు 2024 ఎన్నికలకు ముందు వాలంటీర్లను కొనసాగించి 10వేలు గౌరవ వేతనం ఇచ్చి న్యాయం చేస్తామని చెప్పి మా ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చినట్లు అన్నారు. అధికారంలోకి వచ్చిన అనంతరం కూడా నంద్యాల, పత్తికొండ ప్రాంతాలలో జరిగిన సభల్లో కూడా వాలంటీర్లకు న్యాయం చేస్తానని చెప్పారని,తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న బకాయి పడ్డ గౌరవ వేతనాలు చెల్లించలేదన్నారు. గౌరవ వేతనం ఇవ్వలేదని. ఈ మధ్య విజయవాడలో వచ్చిన వరదల సమయంలో మాతో సేవలు చేయించుకొని నేడు సచివాలయాల్లో కనీసం మాకు అటెండెన్స్ వేసుకునే

మిగతా 2 లో ...

కార్పెంటర్ల కుటుంబాలను ఆదుకోవాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గత ప్రభుత్వ హయాంలో పనులు లేక నరకయాతన అనుభవించిన కార్పెంటర్ల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ కోరారు. ది గుంటూరు సిటీ కార్పెంటర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో గురువారం జంగాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్పెంటర్స్‌కు ఎటువంటి సమస్య వచ్చిన నగరంలో సీనియర్ నాయకులుగా ఉన్న కాయల రామారావు, డేగల వెంకటేశ్వరరావుల నాయకత్వంలో ఆయా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. యూనియన్‌ను సైతం వారు అత్యంత జయప్రదంగా ముందుకు తీసుకువెళుతున్నారని కొనియాడారు. కార్పెంటర్స్‌తో పాటు భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న

మిగతా 2 లో ...

విజయవాడ ఇందిరాగాంధీ పురపాలక స్టేడియంలో 35వ విజయవాడ పుస్తకమహోత్సవాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. చెరుకూరి రామోజీరావు సాహిత్యవేదికపై పుస్తకమహోత్సవ ప్రారంభసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పుస్తక మహోత్సవ సంఘ కార్యదర్శి మనోహర నాయుడు మాట్లాడుతూ పుస్తకమహోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మెయిన్‌లో...

కౌలు రైతులకు పంట రుణాలు

వివాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్‌లోని మీకోసం మీటింగ్ హాల్ నందు గురువారం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ బ్యాంకర్లతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత జిల్లా మన కృష్ణాజిల్లా అని, జిల్లాలో రైతాంగం, ప్రోత్సాహిక పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వ పథకాలతో ఎక్కువగా లబ్ది పొందేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలో కౌలు రైతులు 77 వేలకు పైగా సీసీఆర్సీ కార్డులుజాదీ చేసినప్పటికి పంట రుణాలు మంజూరు చాలా తక్కువగా ఉందని,

మిగతా 2 లో ...

రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ సమయంలో

ట్రాఫిక్ మళ్లింపు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగరంలో శంకర్ విలాస్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ సమయంలో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ రహదారులకు ట్రాఫిక్ మళ్ళింపుకు పకడ్బందీ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులతో కలసి శంకర్ విలాస్ వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం సమయంలో నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు మార్గాలపై నగరపాలక సంస్థ, పోలీస్, రైల్వే అధికారులతో సమావేశం నిర్వహించారు. శంకర్ విలాస్ రైల్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ సమయంలో ట్రాఫిక్ మళ్ళింపు రహదారులను మ్యాప్‌ల ద్వారా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీకి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కమిషనర్ పులి శ్రీనివాసులు వివరించారు. ప్రాథమిక ప్లానింగ్ ప్రకారం అమరావతి రోడ్డు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలు ఇన్నర్ రోడ్డు మీదగా బస్టాండ్ వైపుకు, లైట్ మోటర్ వాహనాలు పొట్టి శ్రీరాముల నగర్ జంక్షన్ నుంచి

మిగతా 2 లో ...

తాడిత, పీడిత ప్రజల పక్షం 'విశాలాంధ్ర' అక్షరం — 3 లో ...

బియ్యం పంపిణీ, రెవెన్యూ సదస్సులపై జేసీ సమీక్ష — 4 లో ...

టిడ్కో ఇళ్లు తక్షణమే కేటాయించాలి — 7 లో ...

పార్టీ సిద్ధాంతాలకు మద్దతుగా సభ్యత్వాలు — 4 లో ...

(మొదటి పేజీ తరువాయి)

కార్పెంటర్ల కుటుంబాలను ఆదుకోవాలి

ఆయా వృత్తుల వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కార్పెంటర్లకు, భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక ఇబ్బందులు పడిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. మిగిలిన రంగాలలో పనిచేస్తున్న వారికి అమలు జరుగుతున్న పథకాల మాదిరి కార్పెంటర్ల కుటుంబాలను ఆదుకోవడానికి ప్రస్తుతం ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, నగర కార్యదర్శి రావుల అంజిబాబు, యూనియన్ గౌరవాధ్యక్షులు కాయల రామారావు, కార్యదర్శి దేగల వెంకటేశ్వరరావు, అధ్యక్షులు జంపని పకీరయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, సీపీఐ నగర నాయకులు మంగా శ్రీనివాసరావు, చల్లా మరియదాస్, నూతలపాటి చిన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు జ్ఞానాన్ని ప్రసాదించండి

అవకాశాన్ని కూడా కల్పించకుండా ఐదువేల జీతానికి పనిచేసే నిరుద్యోగ యువత అయిన తమపై ప్రభుత్వం వివక్ష చూపుడం సరికాదన్నారు. సమాజమే ప్రజలే నా దేవుళ్ళు అని నమ్మి పనిచేసిన మీరు సీఎంకు, మంత్రివర్గ సభ్యులకు తగిన జ్ఞానాన్ని, బుద్ధిని ప్రసాదించి వాలంటీర్లకు న్యాయం చేసేలా కరుణించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మమత, దమ్ము రమేష్, నరేష్, కళ్యాణ్, షేక్ సైదాబీ, భాను, తేజస్విని, స్వప్న, షైనీ, రాజ్ కుమార్, సీపీఐ నాయకులు కే వి భాస్కరరావు, ఏఐటీయూసీ నాయకులు తెడ్డు వెంకటేశ్వరరావు, కృష్ణ, ఏఐఎఎఫ్ నాయకులు లంకే సాయి, సింగంశెట్టి మోహన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు పంట రుణాలు

ఎక్కువ మంది కౌలు రైతులకు పంట రుణాలు మంజూరు చేసేందుకు గ్రామాల వారీగా సర్వే నిర్వహించాలని, కౌలు రైతులను గుర్తించాలని, ఇప్పటివరకు రుణాలు పొందిన వారి వివరాలతో పాటు రుణాలు పొందవలసిన కౌలు రతులు రుణాలు ఎందుకు పొందలేకపోతున్నారు. కారణాలు విశ్లేషించాలని అన్నారు. తద్వారా సమస్యలు అధిగమించి కౌలురైతులకు నూరు శాతం పంట రుణాలు మంజూరు చేయడానికి సాధ్యమవుతుందన్నారు. పంటల భీమాపథకం సమగ్రంగా అమలు చేసేందుకు రైతులు బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్న వారికి పంటల భీమా వర్తింపచేసేందుకు బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ జిల్లాలో కౌలు రైతులకు, చిన్న, సన్నకారు రైతులకు, మత్స్యకారులకు, పాడిరైతులకు, గొర్రెల, మేకల పెంపకం దారులకు తగిన విధంగా రుణాలు మంజూరు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎల్డిఎం సి. రవీంద్రరెడ్డి, ఆర్బిఐ ఎల్డిఇఓ నవీన్ కుమార్, నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ బలిండ్ చోసాల్కర్, ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ఎం. రాజేష్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉప ప్రాంతీయ నిర్వహణ అధికారి తాతాజీ, జడ్పీ సీఈఓ కె. కన్నమనాయుడు, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం. ఆర్ వెంకట్రావు, టిడ్కో పిడి. బి. చిన్నోడు, ఉద్యాన శాఖ అధికారి జే. జ్యోతి వివిధ బ్యాంకుల నియంత్రణ అధికారులు పాల్గొన్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ సమయంలో ట్రాఫిక్ మళ్ళింపు

మూడు వంతెనల వైపుకు, లక్ష్మీపురం వైపు నుంచి వచ్చే వాహనాలు లాడ్జి సెంటరు నుంచి కంకరగుంట ఆర్వోబీ వైపుకు, పాఠశాల బస్సులు, ఇతర అత్యవసర భారీ వాహనాలు కంకరగుంట ఓవర్ బ్రిడ్జ్ మీద నుంచి గుజ్జనగుండ్ల వైపుకు మళ్ళించాలని నిర్ణయించారు. సమావేశంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనివాస మూర్తి, ట్రాఫిక్ డీఎస్పీలు సీతారామయ్య, రమేష్, డివిజనల్ రైల్వే అసిస్టెంట్ ఆపరేటింగ్ మేనేజరు ముఖేష్ సింగ్, ఆర్అండ్‌బి ఈఈ విశ్వనాథ రెడ్డి, నగరపాలక సంస్థ సిటిప్లానర్ రాంబాబు, సీఐలు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను సీఎం నారా చంద్రబాబు నాయుడు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి, విద్యా ప్రమాణాల అభ్యున్నతికి, ప్రభుత్వ విద్యా పథకాలు పేద విద్యార్థులకు చేరే విధంగా ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను, ప్రధాన కార్యదర్శి ఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సదరన్ సర్టిఫికేట్ల రీ వెరిఫికేషన్‌కు ప్రత్యేక బృందాలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: విభిన్నప్రతిభావంతుల కేటగిరిలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల సదరన్ సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం డీఆర్డీఏ, వైద్యారోగ్యశాఖ, మున్సిపల్, పంచాయితీ, గ్రామ వార్డు సచివాలయ శాఖల అధికారులు సమన్వయంతో వైద్యాధికారులతో కలిపి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ అన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల సదరన్ సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ తొలి విడతలో మంచానికే పరిమితమైన విభిన్నప్రతిభావంతులు (85 శాతం వైకల్యం) సదరన్ సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ ను డోర్ టూ డోర్ వెళ్ళి ప్రత్యేక బృందాలు పరిశీలించేలా రూట్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రజాపరిషత్ సీఈఓ జ్యోతిబసు, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ, డీపీఓ సాయికుమార్, డీఎంహెచ్ఓ డా.విజయలక్ష్మీ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.రమణ యశస్వి, డా.ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్ జిల్లా కో ఆర్డినేటర్ డా.సిహెచ్ విజయ ప్రకాష్, డీసీహెచ్ఎస్ డా.ఎం మజీద బి తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో అంతర్జాతీయ రసాయనిక సదస్సు

విశాలాంధ్ర-తాడేపల్లి: కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో గురువారం 5వ అంతర్జాతీయ రసాయనిక సదస్సును ఐకానిక్ పాక్ 2025 అనే పేరుతో ఘనంగా నిర్వహించారు. భవిష్యత్తులో రాబోయే తరానికి చెందిన సెన్సార్లు, బయో సెన్సార్లు అనే అంశం పైన ఈ సదస్సును నిర్వహించినట్లు రసాయనిక శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు తెలిపారు. సదస్సుకు ఐఐటి మద్రాస్ నుండి సురేష్ కుమార్ రాయల ముఖ్య అతిథిగా హాజరయి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్ధి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, సైన్స్ కళాశాలల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్రమణ్యం, ఎస్ఐడి ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణారెడ్డి, అడ్మిషన్ల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ షణ్ముఖ్, లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.బుచ్చి నాయుడు, రసాయనిక శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు, డిప్యూటీ విభాగాధిపతి డాక్టర్ కె.దీప్తి, కన్వీనర్ డాక్టర్ టి.అనూష తదితరులు పాల్గొన్నారు.

సజావుగా బీపీఈడీ, ఎంపీఈడీ పరీక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బీపీఈడీ, ఎంపీఈడీ మూడవ సెమిస్టర్ పరీక్షలు సజావుగా ప్రారంభమయ్యాయని పీజీ అండ్ ప్రొఫెషనల్ కోర్సుల కోఆర్డినేటర్ ఆచార్య ఎం.సుబ్బారావు తెలిపారు. వర్సిటీలోని యోగా కేంద్రంలో జరుగుతున్న ఈ పరీక్షల కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష రాస్తున్న విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను తనిఖీ చేశారు. ముఖ్యంగా మంచినీటి సౌకర్యం, ఎలక్ట్రిసిటీ, ఫ్యాన్ సౌకర్యాలు సరిగా లేకపోవడం గుర్తించారు. వీటిని వెంటనే ఏర్పాటు చేయాలని చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ డి సూర్యనారాయణ కు ఆదేశాలు జారీ చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ మూడో సెమిస్టర్ పరీక్షల్లో గురువారం కొందరు విద్యార్థులు హాల్ టికెట్ లేకుండా పరీక్షకు హాజరవడం పరీక్షల కో ఆర్డినేటర్ పరిశీలించారు. హాల్ టికెట్ లేని విద్యార్థులను ఎగ్జామ్స్ సెంటర్ నుంచి బయటకు పంపారు. సదరు విద్యార్థులు హాల్ టికెట్లు తెచ్చుకున్న అనంతరం చీఫ్ సూపరింటెండెంట్ అనుమతితో పరీక్ష రాసేందుకు అనుమతి ఇచ్చినట్లు పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం.సుబ్బారావు తెలిపారు.

రెవెన్యూ సదస్సుకు 8 అర్జీలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలోని హౌస్‌గణేష్ గ్రామంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ గ్రామ సదస్సుకు 8 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ జె.ప్రసాదరావు తెలిపారు. గ్రామ రైతుల నుంచి పాస్‌పుస్తకాల కోసం 5అర్జీలు, భూమి కొలతలకు సంబంధించి 3దరఖాస్తులు వచ్చాయని ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోపే రైతుల దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ గుంటూరు సర్వేయర్ డి.వి.యస్.ఎన్ కిషోర్ ఫిరంగిపురం మండల జాయింట్ సబ్-రిజిస్ట్రార్ సిహెచ్. భీమాబాయ్, దేవదాయ శాఖ జూనియర్ సహాయకులు కె.కిషోర్, మండల సర్వేయర్ జి.వెంకటేశ్వర్లు, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ షే.సుభానీ, గ్రామ రెవిన్యూ అధికారి సిహెచ్.శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు వెల్పుల వీరయ్యలు పాల్గొన్నారు.

పేకాట శిబిరాలపై దాడులు.. రూ.1.25 లక్షలు నగదు స్వాధీనం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పిడుగురాళ్ల పరిసర గ్రామాల పరిధిలో జరుగుతున్న పేకాట శిబిరాలపై గురువారం పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో 19 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి సుమారు రూ.1.25 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నారు. పిడుగురాళ్ల గ్రామీణ ఎస్ఐ మోహన్ తెలిపిన వివరాలు.. మండలంలోని బ్రాహ్మణపల్లి బైపాస్ జంక్షన్‌లోని వివేరా హోటల్లో గుట్టుగా జరుగుతున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించి పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో 13 మంది వ్యక్తులతో పాటు రూ.60,800ల నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే మండలంలోని జూలకల్లు గ్రామ శివారు పంట పొలాల్లో జరుగుతున్న పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రూ.64 వేలు నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులను రిమాండ్ నిమిత్తం మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

హిందూ ఫార్మసి కళాశాలకు జాతీయ స్థాయిలో నాక్ గుర్తింపు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అమరావతిరోడ్డులో ఉన్న హిందూ ఫార్మసి కళాశాలకు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్)గుర్తింపు వచ్చినట్లు ఆ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు పేర్కొన్నారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో జూపూడి రంగరాజు మాట్లాడుతూ 2024 నవంబర్ 5,6 తేదీల్లో జరిగిన నాక్ పీర్ టీమ్ సందర్శన సమయంలో అవసరమైన వివరాలను క్రోడీకరించి వివిధ క్రైటీరియాల్లో పొందుపరచి సమర్పించిన డేటా తయారు చేసిన కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి తమ అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, ఫార్మాడి డైరెక్టర్ డాక్టర్ సీతారామయ్య, మాజీ ప్రిన్సిపల్ గోపాలన్ తదితరులు పాల్గొన్నారు.

గంజికి కంకణాల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి: ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవిని జనసేన సీనియర్ నాయకులు కంకణాల శంకరరావు గురువారం మంగళగిరి పట్టణంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షిరిడీ నుంచి తీసుకువచ్చిన బాబా వారి ప్రసాదాలను డైరీ ని గంజికి అందజేశారు. ఈ సందర్భంగా కంకణాల మాట్లాడుతూ గంజి రావటంతో నియోజకవర్గంలోని జనసేన పార్టీకి మరింత బలం చేకూరిందని కంకణాల తెలిపారు.

రెవెన్యూ సదస్సుకు 24 అర్జీలు

విశాలాంధ్ర-తాడికొండ : తాడికొండ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సుకు 24 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ కె.నాసరయ్య తెలిపారు. రెవెన్యూకు సంబంధించి 9, సర్వే సమస్యలు 11, ఇతరులు ఒకటి, ఎండోమెంట్‌కు సంబంధించి మూడు అర్జీలు వచ్చినట్లు చెప్పారు.

తహశీల్దార్‌ను కలిసిన సీపీఐ, పీఆర్‌టీయూ నాయకులు

విశాలాంధ్ర-పెదకూరపాడు : నూతన సంవత్సరంను పురస్కరించుకొని పెదకూరపాడు తహశీల్దార్ మీసాల డానియల్‌ను గురువారం నియోజకవర్గ పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కాసు నాగభూషణ్ రెడ్డి, నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, వీఆర్వో సంఘం నాయకులు జోజి మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి సీట్ బాక్సుతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

WANTED
ఉమ్మడి గుంటూరు జిల్లాలో SE Circle పరిధిలో AP TRANSCO నందు పనిచేయుటకు High Skilled, Skilled, Gangmen, Security Guards అభ్యర్థులు కావలెను.
QUALIFICATIONS
High Skilled : Diploma EEE, ECE
Skilled : ITI Electricals, ECE
Gangmen : 10th Class, 132KV, 220KV, 400KV టవర్స్ ఎక్కగలిగే సామర్థ్యం కలిగి ఉండాలి.
Security Guards : 10th class మరియు శరీర దారుఢ్యం కలిగి ఉండవలెను.
OC అభ్యర్థులకు 60% Marks, Age : 18 to 35 years.
BC, SC, ST అభ్యర్థులకు 50% Marks, Age : 18 to 40 years.
ఆసక్తిగల అభ్యర్థులు 30 రోజులలోపు సంప్రదించ గలరు.
S.V. RAMANA REDDY
Ho. No. 87/508-5, Sree Nagar Colony, B.camp. KURNOOL. Pin. : 518002
99635 11234

ఏబీ బర్ధన్‌కు సీపీఐ నేతల జోహార్లు

విశాలాంధ్ర-మంగళగిరి: సంక్షోభిత సంకీర్ణ రాజకీయాల శకంలో సీపీఐ ప్రధాన కార్యదర్శిగా పార్టీని సమర్థవంతంగా నడిపించారని సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. గురువారం మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ పార్టీ కార్యాలయంలో ఏబీ బర్ధన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా చిన్ని తిరుపతయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్‌లు మాట్లాడుతూ సంక్షోభిత సంకీర్ణ రాజకీయాల శకంలో పార్టీని సమర్థవంతంగా నడిపించారని వారు కొనియాడారు. కేంద్రంలో కాంగ్రెస్, బిజెపియేతర మూడో కూటమితో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటులో బర్ధన్ కీలక పాత్ర పోషించారని వారు అన్నారు. పదహారేళ్ల పాటు వరుసగా నాలుగు పర్యాయాలు పార్టీ ప్రధాన కార్యదర్శిగా బర్ధన్ కొనసాగారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, గోహార్ జానీ, శివ, శంకర్, తాడిబోయిన నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అమ్మయ్య మృతి

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ పెన్షనర్స్ అసోసియేషన్ ట్రెజరర్ దాసరి అమ్మయ్య (84) గురువారం మృతి చెందారు. వీరికి ముగ్గురు సంతానం ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి. దాసరి అమ్మయ్య ఎన్ఎస్పిలో మెడికల్ ఆఫీసర్‌గా మెడికల్ అధికారిగా ఐదు మండలాల నందు ఎం పి హెచ్ ఈ ఓ విధులు నిర్వహించి మరియు ఎన్ఎస్పి కాలనీ నందు విధులు నిర్వహించి రిటైర్డ్ అయ్యారు. గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. వీరికి మృతికి నియోజకవర్గంలోని రిటైర్డ్ ఎమ్మార్వో అధ్యక్షులు కాళ్ళ కృష్ణమూర్తి, సుబ్బారెడ్డి మాస్టారు, సుబ్రమణ్యం, దుబ్బల దాసు, తదితర విశ్రాంత ఉద్యోగులు ఆయన సేవలను పలువురు కొనియాడి ఘనంగా నివాళులర్పించారు.

ఎస్టీయూ 2025 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-దుర్గి : స్థానిక మండల వనరుల కార్యాలయం వద్ద ఎస్టీయూ 2025 డైరీ, క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్, పిక్చర్ క్యాలెండర్‌లను గురువారం మండల విద్యాశాఖాధికారి-2 డి.బెంజమిన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దుర్గి, అడిగొప్పుల ప్రధానోపాధ్యాయులు పి.కోటేశ్వరమ్మ, ఆర్.చంద్రశేఖర్‌లు ఆవిష్కరించారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ నభీసాహెబ్, కటకం అపర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంఈఓ బెంజమిన్, ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జీసీహెచ్ అనంతరామయ్యలు మాట్లాడుతూ డైరీ, క్యాలండర్ మార్గదర్శకంగా ఉంటాయని, పిక్చర్ క్యాలెండర్ ప్రత్యేకమైనటువంటి ఆకర్షణతో సందేశాత్మకంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ యర్రం ఏడుకొండలు, మండల గౌరవ అధ్యక్షులు సిహెచ్ హనుమంతరావు, ఆర్థిక కార్యదర్శి బూసాని శ్రీనివాసరావు, జిల్లా మహిళా సభ్యులు ఎన్.భారతి ఫ్లోరెస్, షేక్ హసీనా, మండల ఎస్టీయూ నాయకులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడలతో సమాజంలో గుర్తింపు

విశాలాంధ్ర-ఈపూరు: ఏ దేశ ప్రగతి అయినా తరగతి గదులలోనే తయారవుతుందని క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు క్రమశిక్షణ గల పౌరులుగా ఎదుగుతారని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందిన ఎంపీడీ ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని ఎం రాజేశ్వరి, చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజీలో డిసెంబర్ 29, 30 తేదీల్లో జరిగిన అంతర్ కళాశాలల టోర్నమెంట్ పోటీలో పాల్గొని యూనివర్సిటీ జట్టుకు ఎంపికైందని జనవరి నెలలో చెన్నైలో జి.పి.ఆర్ యూనివర్సిటీ నందు జరిగే సౌత్ జోన్ విశ్వవిద్యాలయాల పోటీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు అలాగే డిసెంబర్ 27వ తేదీన ఐజిఎంసి స్టేడియం విజయవాడలో జరిగిన సీనియర్స్ విభాగంలో ద్వితీయ సంవత్సరం ఎంపీడీ విద్యను అభ్యసిస్తున్న ఏవి శివపార్వతి రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ లో జరిగే వాలీబాల్ పోటీలలో ఏపీ టీంకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ అంకిత భావం పెరిగి, చెడు అలవాట్లకు దూరంగా ఉత్తమ పౌరులుగా సమాజంలో గుర్తింపు పొందడం జరుగుతుందన్నారు. అనంతరం తమ కళాశాల విద్యార్థినులను కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, అధ్యాపకులు ఆర్ బలరాం నాయక్, సిహెచ్ అరవింద్, ఎం దాసు, కే వంశీయులు అభినందించారు.

తాడిత, పీడిత ప్రజల పక్షం 'విశాలాంధ్ర' అక్షరం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విశాలాంధ్ర దినపత్రికలో ప్రచురితమౌతున్న ప్రతి అక్షరం... సమాజంలోని పీడిత, తాడిత, కార్మిక, కర్షక, పేద ప్రజల పక్షాన నిలవడం అభినందనీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. ఆయా వర్గాల సమస్యలను పరిష్కరించే దిశగా పత్రిక ముందుకు సాగడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విశాలాంధ్ర దినపత్రిక నూతన సంవత్సర-2025 గుంటూరు జిల్లా కోర్టు క్యాలెండర్, మల్టీకలర్ క్యాలెండర్లను గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో గురువారం సాయంత్రం జంగాల అజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఏడు దశాబ్దాలకు పైగా పత్రికా రంగంలో ప్రజా సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తున్న విశాలాంధ్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, విశాలాంధ్ర దినపత్రిక గుంటూరు, పల్నాడు జిల్లాల ఇన్‌చార్జ్ వీఎల్ నరసింహారావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంతరావు, నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, ది ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి మంగా శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చల్లా మరియదాసు, సీపీఐ నగర సమితి సభ్యులు సిహెచ్ విజయ్ కుమార్, నూతలపాటి చిన్న, చెవుల పున్నయ్య, పి.జగన్నాథం, బి.తిరుమల, యోగయ్య, విశాలాంధ్ర రిపోర్టర్ షేక్ రాజా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

NOTICE

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSALCOMMISSION:: GUNTUR
C.C.No.160 / 2024

Between :
Parakandla Santhi Ram ...Complainant
and
Duggam Rajesh Babu & 5 others ... Opposite Parties

To,
(1)Duggam Rajesh Babu, S/o.Deva Mahendra Rao, Managing Partner, Amaravathi Gardens, (2) Duggam Naresh, S/o.Ankamma Rao, Managing Partner, Amaravathi Gardens, (3)Narukulapati Ankamma Rao, S/o.Sivaiah, Managing Partner, Amaravathi Gardens, (4)Uppala Srinivasa Rao, S/o. Narasimha Rao, Managing Partner, Amaravathi Gardens, (5) Uppala Darga Babu, S/o. Narasimha Rao, Managing Partner, Amaravathi Gardens, (6) Thota Nagarnani, W/o.Thala Rao, Managing Partner, Amaravathi Gardens, All are O/o.D.No.5-87-68, 1 floor, Opp. Baker's Fun, Main Road, Lakshmipuram, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సమన్లు Substituled Service ద్వారా పేపరు ప్రకటనకు ఆర్డరు వేస్తూ, మీ యొక్క హాజరు నిమిత్తం ది.22-01-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజున ఉ॥గం॥10-30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ వకీలుగారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యడల శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేదీ : 22-01-2025.

జి. కొండలరావు, బి. రమేష్,
వాది తరపు న్యాయవాదులు. గుంటూరు. సెల్: 90008 40043.

NOTICE

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSALCOMMISSION:: GUNTUR
C.C.No.161 / 2024

Between :
Parakandla Santhi Ram ...Complainant
and
Duggam Rajesh Babu & 5 others ... Opposite Parties

To,
(1)Duggam Rajesh Babu, S/o.Deva Mahendra Rao, Managing Partner, Amaravathi Gardens, (2) Duggam Naresh, S/o.Ankamma Rao, Managing Partner, Amaravathi Gardens, (3)Narukulapati Ankamma Rao, S/o.Sivaiah, Managing Partner, Amaravathi Gardens, (4)Uppala Srinivasa Rao, S/o. Narasimha Rao, Managing Partner, Amaravathi Gardens, (5) Uppala Darga Babu, S/o. Narasimha Rao, Managing Partner, Amaravathi Gardens, (6) Thota Nagarnani, W/o.Thala Rao, Managing Partner, Amaravathi Gardens, All are O/o.D.No.5-87-68, 1 floor, Opp. Baker's Fun, Main Road, Lakshmipuram, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సమన్లు Substituled Service ద్వారా పేపరు ప్రకటనకు ఆర్డరు వేస్తూ, మీ యొక్క హాజరు నిమిత్తం ది.22-01-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజున ఉ॥గం॥10-30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ వకీలుగారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యడల శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేదీ : 22-01-2025.

జి. కొండలరావు, బి. రమేష్,
వాది తరపు న్యాయవాదులు. గుంటూరు. సెల్: 90008 40043.

NOTICE

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSALCOMMISSION:: GUNTUR
C.C.No.162 / 2024

Between :
Parakandla Santhi Ram ...Complainant
and
Duggam Rajesh Babu & 5 others ... Opposite Parties

To,
(1)Duggam Rajesh Babu, S/o.Deva Mahendra Rao, Managing Partner, Amaravathi Gardens, (2) Duggam Naresh, S/o.Ankamma Rao, Managing Partner, Amaravathi Gardens, (3)Narukulapati Ankamma Rao, S/o.Sivaiah, Managing Partner, Amaravathi Gardens, (4)Uppala Srinivasa Rao, S/o. Narasimha Rao, Managing Partner, Amaravathi Gardens, (5) Uppala Darga Babu, S/o. Narasimha Rao, Managing Partner, Amaravathi Gardens, (6) Thota Nagarnani, W/o.Thala Rao, Managing Partner, Amaravathi Gardens, All are O/o.D.No.5-87-68, 1 floor, Opp. Baker's Fun, Main Road, Lakshmipuram, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సమన్లు Substituled Service ద్వారా పేపరు ప్రకటనకు ఆర్డరు వేస్తూ, మీ యొక్క హాజరు నిమిత్తం ది.22-01-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజున ఉ॥గం॥10-30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ వకీలుగారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యడల శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేదీ : 22-01-2025.

జి. కొండలరావు, బి. రమేష్,
వాది తరపు న్యాయవాదులు. గుంటూరు. సెల్: 90008 40043.

NOTICE

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSALCOMMISSION:: GUNTUR
C.C.No.163 / 2024

Between :
Parakandla Santhi Ram ...Complainant
and
Duggam Rajesh Babu & 5 others ... Opposite Parties

To,
(1)Duggam Rajesh Babu, S/o.Deva Mahendra Rao, Managing Partner, Amaravathi Gardens, (2) Duggam Naresh, S/o.Ankamma Rao, Managing Partner, Amaravathi Gardens, (3)Narukulapati Ankamma Rao, S/o.Sivaiah, Managing Partner, Amaravathi Gardens, (4)Uppala Srinivasa Rao, S/o. Narasimha Rao, Managing Partner, Amaravathi Gardens, (5) Uppala Darga Babu, S/o. Narasimha Rao, Managing Partner, Amaravathi Gardens, (6) Thota Nagarnani, W/o.Thala Rao, Managing Partner, Amaravathi Gardens, All are O/o.D.No.5-87-68, 1 floor, Opp. Baker's Fun, Main Road, Lakshmipuram, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సమన్లు Substituled Service ద్వారా పేపరు ప్రకటనకు ఆర్డరు వేస్తూ, మీ యొక్క హాజరు నిమిత్తం ది.22-01-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజున ఉ॥గం॥10-30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ వకీలుగారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యడల శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేదీ : 22-01-2025.

జి. కొండలరావు, బి. రమేష్,
వాది తరపు న్యాయవాదులు. గుంటూరు. సెల్: 90008 40043.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, పరమాయికుంట, సీతారామనగర్ 4వ లైను, డోర్.నెం.8-20-33/2, కాపురస్తురాలు భావిశెట్టి వీణాదేవి గారి సూచనలమేరకు తెలియజేయునదేమనగా, నాక్లయింటు షేక్ అబ్దుల్ అజీజ్‌గారి భార్య షేక్ అబ్దుల్ సాబీరా మరియు వీరి కుమార్తెలు షేక్ జాకీరా, షేక్ సలీమా, షేక్ నసీమా గార్ల వద్దనుండి నాక్లయింటు ది.11-04-2013న విక్రయ స్వాధీన అగ్రిమెంటు వ్రాయించుకొని ఆ తదాది నేటి వరకు సదరు స్వాధీన అగ్రిమెంటు తాలూకు ఆస్తిలోనే నివాసం వుంటున్నారు. కాగా ది.28-12-2024వ తేదిన డాక్యుమెంటు జిరాక్స్ తీసుకొనుటకు గాంధీబొమ్మ సెంటర్ పాత గుంటూరుకు వచ్చి జిరాక్స్ తీసుకొని నాక్లయింటు ఆమెద్విచక్ర వాహనంపై ఇంటికివెళ్ళి చూసుకొనగా షేక్ అబ్దుల్ సాబీరా గారి పేరుతో ది.05-01-1999వ తేదిన అంబటి పున్నయ్యగారి భార్య అంబటి పద్మాదేవి గారు వ్రాయించి యిచ్చిన విక్రయ స్వాధీన అగ్రిమెంటు మరియు అంబటి పద్మావతి గారి పేరుమీద మండల రెవిన్యూ ఆఫీసర్, గుంటూరు వారు పరమాయికుంట గ్రామం నందు సర్వే నెం.445లో మంజూరు చేసిన ప్లాట్ నెం.28 తాలూకు ఒరిజినల్ ఉత్తర్వుల యొక్క నమూనా (ఆర్.సి.నెం. 240/77ఎ) మరియు బి-ఫామ్ రెండూ కూడా కనిపించలేదు. వెనువెంటనే నా క్లయింటు వారి ఇంటివద్ద నుండి జిరాక్స్ షాపుకు వచ్చిన దారిలో వెళ్ళి విచారించగా సదరు డాక్యుమెంట్లు ఏవియునూ కూడా కనిపించలేదు. కావున సదరు డాక్యుమెంట్ ఒరిజినల్ ఎవరికైనా దొరికినయెడల నాకు గాని, నాక్లయింటుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడునని అట్లుగాక సదరు డాక్యుమెంట్లను ఉపయోగించి ఎవరైనా ఏవిధమైన లావాదేవీలు జరిపినయెడల అట్టివారిపై నా క్లయింటు చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలు తీసుకొనెదరని తెలియజేయడమైనది.

వలివేటి నాగేశ్వరరావు, అడ్వకేట్
నగరంపాలెం, గుంటూరు. సెల్: 9032061847

బహిరంగ ప్రకటన

మాక్లయింటు అయిన పిరమిల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ గుంటూరుజిల్లా వారి సూచనలు పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునదేమనగా, షేక్ చిన మస్తాన్‌వలి గారి కుమారుడు ఖాశింబాబా గారు షెడ్యూల్ దాఖల ఆస్తిని తనఖాగా వుంచి ఋణంకొరకు సంప్రదించినారు. సదరు షెడ్యూలు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజులు అనగా ద.నెం. 1) 4700/2018,2)13089/2014,3)4593/2001,4) 6956/2009,5)3541/2000, 6) 8290/2010, 7) 6157/ 2012, 8)9384/2000, 9)3546/2000, 10) 410/ 2015 మరియు 4593/2001 పోయినవని, దొరకలేదని, సదరు విషయమై సంబంధిత పోలీసు వారి వద్ద నుండి నాన్ ట్రేసబుల్ సర్టిఫికేట్‌ను ఖాశింబాబాగారి విక్రయదారు పొందియున్నారని నాక్లయింటుకు చెప్పియున్నారు.కావున దిగువషెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, తాకట్లు వగైరాలు వున్నయెడల ఈ ప్రకటన తేది నుండి 7రోజులలోగా నాకు గాని, నాక్లయింటుకు గాని తెలియజేయగలరు. గడువులోగా ఎట్టి క్లయిములు రానియెడల షెడ్యూలు ఆస్తిని నిష్పేచిఆస్తిగా భావించి మా క్లయింటు ఋణం మంజూరు చేయుదురని తెలియజేయడమైనది

షెడ్యూలు:గుంటూరు డి॥ & సబ్.డి॥, జి.యం.సి. ఏరియాలో చేరిన గుంటూరు సిటీ, చుట్టుగుంట, శివరామ్‌నగర్ 12వ లైను, పాత వార్డు నెం.17, కొత్త వార్డు నెం.23, బ్లాక్ నెం.1, టౌన్ సర్వే నెం.41, 42, 44లో య.6-00సెంట్లులో వేయబడిన ప్లాట్లలో ప్లాట్ నెం.259/ఎలో చ.గ.35లు స్థలమున్నూ, ప్లాట్ నెం. 260లో చ.గ.35లు స్థలమున్నూ వెరసి రెండు ప్లాట్లు ఏకఖండంగా గల చ.గ.70లు స్థలము అందలి గ్రౌండు మరియు ఫస్ట్‌ఫ్లోర్ కలిగిన ఆర్.సి.సి.డాబా మరియు పాత డోర్.నెం. 26-20-266/బి, 26-20-365, న్యూ డోర్.నెం.26-20-366, పాత అసిస్మెంట్ నెం.1021089370, ప్రస్తుత అసిస్మెంట్ నెం. 1021089461 లోగల ఆస్తికి **హద్దులు. తూర్పు:** మిన్నకూరి శివరామకృష్ణప్రసాదు మరియు వల్లెపు వెంకయ్య గార్ల ప్లాట్ నెంబర్లు 264 & 265 అ.21లు, **దక్షిణం:** షేక్ ఖాశింషరీఫ్ గారి ప్లాట్ నెం.261, అ.30లు, **పడమర:** శివరామ్‌నగర్ 12వ లైను మున్సిపల్ రోడ్డు, అ.21లు, **ఉత్తరం:** శ్రీ మల్లప్పకుంట తాలూకు మన్నెం ఏసు ప్లాటు 259/ఎ ప్లాటు హద్దు,అ.30లు.

కె. ప్రమీల, అడ్వకేట్
చంద్రమౌళీనగర్, గుంటూరు. సెల్: 9985037449
గుంటూరు తేది: 02-01-2025

పార్టీ సిద్ధాంతాలకు మద్దతుగా సభ్యత్వాలు

విశాలాంధ్ర-వినుకొండ : శాశ్వత సభ్యత్వాలతో టీడీపీకి మరింత బలం. ప్రజల విశ్వాసానికి నిదర్శనం - లక్ష రూపాయలతో శాశ్వత సభ్యత్వం అని చీఫ్ విప్ జీవి ఆంజనేయులు తెలిపారు. టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకుని లక్ష రూపాయలు చెల్లించిన నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మీ నిబద్ధత, నాయకత్వం పార్టీకి శక్తి మరియు ప్రేరణగా నిలుస్తోంది. పార్టీ సిద్ధాంతాలు మరియు ప్రజా సంక్షేమం కోసం మీరు చూపిస్తున్న మద్దతు అనునిత్యం ఆదర్శప్రాయంగా ఉంటుంది. మీ భాగస్వా మ్యంతో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా ఎదుగుతుం దని విశ్వసిస్తున్నాను అని జీవి అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన నాయకులుగా జట్టిపిసి జడ్డా సుబ్బ రామయ్య, కట్టమూరి శ్రీనివాసరావు, కాసరగడ్డ గోవిందరాజులు, జాగర్లమూడి శ్రీనివాసరావు, కొండపల్లి బ్రహ్మయ్య, యాగంటి వెంకట్రావు ను ప్రత్యేకంగా ప్రశంసించారు.. వీరు రూ. లక్ష చొప్పున చెల్లించి టీడీపీ శాశ్వత సభ్యత్వం పొందినందుకు గర్వపడుతున్నానని ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ముందుకు సాగడంలో ఈ శాశ్వత సభ్యత్వాలు కీలక మైలురాయి కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

అగ్ని బాధితులను ఆదుకోవడం అభినందనీయం : జీవి ఆంజనేయులు

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుని, ఇళ్ళు కట్టించి ఇచ్చిన శాంతి ఆశ్రమ ట్రస్ట్ ను ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అభినందించారు. వినుకొండ సమీపంలోని విఠంరాజు పల్లి ఎస్సీ కాలనీలో పూజ్య శ్రీ హిమాలయ గురువుల ఆశీస్సులతో శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన మూడు అగ్ని బాధ్యత పేదల గృహాలను గురువారం ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నాగ శ్రీను రాయల్, డాల్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

"ఆరోగ్యమే అద్భుతమైన ఆస్తి : చీఫ్ విప్ జీవీ

సీఎం నారా చంద్రబాబు నాయుడు పేదల ఆరోగ్యంపై చూపిస్తున్న శ్రద్ధ, దేశానికి ఒక ఆదర్శ ంగా నిలుస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ మరియు వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. జివి మాట్లాడుతూ. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపడం విశేషమన్నారు. గురువారం వినుకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 31 లబ్ధిదారులకు రూ. 68 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. వినుకొండ నియోజకవర్గ ప్రజల తరఫున చంద్రబాబునాయుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్ఎంసీ సభ్యుల శిక్షణ

విశాలాంధ్ర, తెనాలి : కొత్తపేటలోని మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణ కార్యక్రమంలో జరిగింది. ఈ కార్యక్రమిన్ని విద్యాశాఖాధికారులు యం.లక్ష్మీనారాయణ, వి.జయంతిబాబులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టప్రకారం ప్రతి పాఠశాలలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత ప్రోత్సహించి పాఠశాలలను అభివృద్ధి పరచడంలో ఉత్తమ ఫలితాలను సాధించడంలోను పాఠశాల యాజమాన్య కమిటీ విధులు, బాధ్యతలు సభ్యులకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా ఎస్ఎంసి సభ్యుల శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ షేక్ షరీఫ్, జక్కా వీరాంజనేయులు, కె.మాధురిలత, ఎ.హరిప్రసాద్, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తెనాలి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్ బాషా ఆదేశాల మేరకు తెనాలి, దుగ్గిరాల యూనిట్ల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను తెనాలి సబ్ కలెక్టర్ ఉప్పాల సంజనాసింహ ఆవిష్కరించారు. సబ్ కలెక్టర్ ఉప్పాల సంజనాసింహ మాట్లాడుతూ క్యాలెండర్‌లో ప్రభుత్వ సెలవు దినాలు, ఐచ్చిక సెలవు దినాలు రూపొందించడం వలన ఉద్యోగులందరికి ఉపయోగంగా ఉంటుందన్నారు. ఉద్యోగులందరూ స్నేహపూర్వకంగా సోదర భావంతో కలిసిమెలిసి రూపొందించు కొనుట ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షులు అందె బాటచంద్రమౌళి, ఉపాధ్యక్షులు వంకదార సుబ్బారావు, సహాధ్యక్షులు శివరాత్రి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దగ్గుబాటి సుధీర్, కారుమూరు కమలకుమారి, గెరుబోయిన విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేటూరులో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-కాకుమాను: మండల పరిధిలోని రేటూరు గ్రామంలో తహసిల్దార్ బి.వెంకటస్వామి ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో ప్రజలనుండి 24 అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రియదర్శిని, సర్వే డిపార్ట్మెంట్, దేవాదాయ సబ్ రిజిస్టార్ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

డీఆర్సీకి దరఖాస్తులు

విశాలాంధ్ర-దాచేపల్లి: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్‌లో భాగంగా జిల్లా రిసోర్స్ పర్సన్ ఎంపిక కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో పప్పుల రత్నం ఒక ప్రకటనలో తెలిపారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా మండలానికి ఒకరు చొప్పున ఎంపిక చేయనున్నారు. డిగ్రీ పూర్తి చేసి, 30 ఏళ్ళ లోపు అభ్యర్థులు ఈ నెల 5 లోపు ఆన్ లైన్లో దరఖాస్తు చేయాలని ఆయన కోరారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : తహశీల్దార్

విశాలాంధ్ర-దుర్గి: రెవెన్యూ సదస్సులు ద్వారానే భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహశీల్దార్ ఐ ఫణీంద్ర కుమార్ పేర్కొన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో గురువారం తహశీల్దార్ అధ్వార్యాన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రైతుల నుంచి 4 అర్జీలు వచ్చాయని, అవి 4 కూడా భూమి సర్వే కొలతలు కోసం అర్జీలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో పద్మావతి, పెద్దలు బృంగా లింగయ్య, పుల్లయ్య, సెక్రటరీ కొండలరావు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ, రెవెన్యూ సదస్సులపై అధికారులతో జేసీ సమీక్ష

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లాలో పిడిఎస్ బియ్యం పంపిణీ, రెవెన్యూ సదస్సులు, రీ-సర్వేవిధానం పై, ప్రజా సమస్యలు పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలు అనే అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్ గనూరే గురువారం వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆయన జిల్లా అధికారులతో మాట్లాడుతూ అన్ని మండలాల్లో తప్పనిసరిగా చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ బియ్యాన్ని పీడీఎస్‌యూ వాహనంలో పంపిణీ చేయాలని, అలాగే బియ్యంతో పాటు చక్కెర, కందిపప్పు అన్నింటిని సక్రమంగా పంపిణీ చేయాలని, ఈనెల ఒకటో తారీకు మొదలుకొని పదో తేదీ లోపు అన్నిచోట్ల పంపిణీ చేయాలన్నారు. జిల్లాలోని మండలాల్లో ఉద్దేశించిన తప్పనిసరిగా రీ-సర్వే సక్రమంగా చేయాలని, ఎక్కడ అవాంతరాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో డీఎస్ఓ, ఏ.డి సర్వేయర్, నరసరావు పేట, సత్తెనపల్లి, గురజాల ఆర్డీవోలు, పల్నాడు జిల్లాలోని 28 మండలాల తహశీల్దార్లు, కమాండ్ కంట్రోల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

గనిక పూడి లో గ్రామ సభ

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: గనిక పూడి పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన గ్రామ సభ సమావేశం గ్రామ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నకు ముఖ్య అతిథిగా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ హాజరు కావడం జరిగింది. గ్రామ సభ సమావేశం అనంతరం ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ గ్రామంలోని ఎస్సీ కాలనీ సందర్శించి ప్రజల జీవన సరళిని పరిశీలించి వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇటీవల పల్లెపండుగ కార్యక్రమం లో మంజూరు అయిన సిసి రోడ్డు నిర్మాణం ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ ని పరిశీలించి తడి చెత్త, పొడి చెత్త ని వేరు చేసి చెత్త నుండి సంపద తయారు చేయు విధానం నిర్వహించాలని తెలపడం ఐనది. ఈ గ్రామ సభ సమావేశం నకు ఎంపిడిఓ కె.శివపార్వతి, విస్తరణ అధికారి జి.రవి కుమార్, స్వచ్ఛ భారత్ మిషన్ మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ డి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కల్యాణి,పంచాయతీ వార్డు మెంబర్ సుబ్బారావు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్‌లో సత్తాచాటిన విజ్ఞాన్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులు చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగిన 38వ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ఇంటర్-యూనివర్సిటీ సౌత్ జోన్ ఫెస్టివల్‌లో సత్తాచాటారని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ నాగభూషణ్ మాట్లాడుతూ చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నాలుగు రోజులు నిర్వహించిన 38వ ఏఐయూ ఇంటర్-యూనివర్సిటీ సౌత్ జోన్ ఫెస్టివల్‌లో తమ విద్యార్థులు పాల్గొని మొత్తం 12 బహుమతులను సాధించారని వెల్లడించారు. వీరికి నోయిడాలోని అమిటీ యూనివర్సిటీలో మార్చి 3 నుంచి 7వ తేది మధ్యలో జాతీయ స్థాయి పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులతో పాటు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు తదితరులు అభినందించారు.

నేటి నుంచి ఉపాధి పనుల్లో సామాజిక తనిఖీలు

విశాలాంధ్ర-దాచేపల్లి: గ్రామీణ మండలంలో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు ఏడాది పాటు జరిగిన అభివృద్ధి పనులను శుక్రవారం నుంచి సామాజిక బృందం తనిఖీ చేయనున్నారు. వాటిలో పంట కాల్వల్లో పూడిక తీత పనులు, ఉద్యానవనం, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేసిన వివిధ రకాల అభివృద్ధి పనులను పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో స్టేట్ రిసోర్స్ పర్సన్ జే ఎస్ రాజు, ఎంపీపీ కందుల జాను, ఎంపీడీవో పప్పుల రత్నం, ఏపీఎం మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-పెదనందిపాడు: మండల పరిధిలోని అబ్బినేనిగుంటపాలెం వద్ద రూ.40 లక్షలతో చేపట్టనున్న మల్లాయపాలెం ఎన్.ఎస్.పి మేజర్ కాలువ పూడికతీత పనులకు స్థానిక ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకోసం ప్రభుత్వం ఖర్చుకు వెనకాడదని, రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి, ఎన్.ఎస్.పి అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర-కాకుమాను: స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నందు చేతన ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రవికుమార్ సహకారంతో 10 వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు కె.ఎఫ్ కెన్నెడీ, విజయభాస్కర్ ఫౌండేషన్ ప్రతినిధి రామినేని మాధవి, ప్రధానోపాధ్యాయులు సత్యం, పూర్వ విద్యార్థి ఆరె శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెన్షనర్లు ఫిబ్రవరి 28లోగా లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి: రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెన్షన్ తీసుకుంటున్న విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు వారి లైఫ్ సర్టిఫికెట్లను జనవరి 1నుంచి ఫిబ్రవరి28లోపుగా ఎస్‌టిఓ (మొవ్వ) కార్యాలయంలో అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘం మొవ్వ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు వివి కృష్ణారావు, పరాశరం సీతారామాచార్యులు కూచిపూడి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మొవ్వ యూనిట్‌లోని మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలాలలో మొవ్వ ఎస్‌టీఓ కార్యాలయ పరిధిలో గల ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఉప ఖజానా అధికారి వి.కమలేష్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ పెన్షనర్లు కార్యాలయం పనిచేసే సమయంలో సకాలంలో లైఫ్ సర్టిఫికెట్లను అందజేయాలని వారు కోరారు.

మద్యం మత్తులో ఘర్షణ.. ఒకరి మృతి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మద్యం మత్తులో ఘర్షణకు పాల్పడి ఓ యువకుడు మరణించిన సంఘటన విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లిలో చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం, తెల్లదేవరపల్లి ఎస్సీవాడకు చెందిన కారుమంచి రాంబాబు(27), ఇదే గ్రామానికి చెందిన విస్సంపల్లి సతీష్ రోజు కూలీ చేసుకుని, జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి మద్యం సేవించిన సతీష్‌కు రాంబాబుకు స్వల్ప వాగ్వాదం తలెత్తింది. ఇది కాస్తా ముదిరి సతీష్ రాంబాబుపై దాడి చేయగా తీవ్రగాయాలకు గురయ్యాడు. గ్రామస్తులు ఘటనాస్థలికి చేరుకోవటంతో సతీష్ పరారవ్వగా, కుటుంబసభ్యులు రాంబాబును 108 వాహనంలో విస్సన్నపేట ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించగా, విస్సన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మాధవరావు ఆకస్మిక మృతి

విశాలాంధ్ర-పెదపారుపూడి: మండల పరిషత్ పరిపాలనాధికారిగా పని చేస్తున్న గుంజా మాధవ రావు బుధవారం రాత్రి ఆకస్మికంగా మరణించ డంతో వారి స్వగృహానికి పంచాయతీ కార్యదర్శులు సిబ్బందితో వెళ్లి పుష్పాంజలి ఘటించినట్లు ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి మంచి ఉద్యోగిగా పలువురి మన్ననలు అందుకున్న వ్యక్తి స్వర్గీయ గుంజ మాధవరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఈవోపీఆర్డి వంగా శ్రీనివాస్ (వంశీ), ఏ ఈ పి ఆర్ దేవినేని రామ్మోహన్, ఏపీవో నత్త స్ఫూర్తి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, సాగర్ రాణి, నరేష్, సురేంద్ర, కృష్ణవేణి, లావణ్య, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

తెనాలి టైమ్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి టైమ్స్ వారి 2025 వార్షిక క్యాలండర్‌ను తెనాలి సబ్‌కలెక్టర్ వి. సంజనా సింహా గురువారం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏడాది క్రమం తప్పకుండా భారతదేశంలోని పుణ్యక్షేత్రాల పంచరంగుల బొమ్మలు, పంచాంగంతో ఆకర్షణీయంగా క్యాలండర్‌ను ముద్రించి ప్రజలకు ఉచితంగా ఆందజేస్తున్నందుకు తెనాలి టైమ్స్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెనాలి టైమ్స్ పబ్లిషర్, చీఫ్ ఎడిటర్ ఎన్.వి. యాడ్స్ వెంకటేశ్వరరావు, ఏపీడబ్ల్యూజె పట్టణ గౌరవ అధ్యక్షుడు బొల్లిముంత కృష్ణ, బాలసాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీం జాని తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ అభినందనీయం: ఎమ్మెల్యే

విసలాంధ్ర-గన్నవరం: కోల్ ఇండియా ఛైర్మెన్ పోలవరపు ప్రసాద్ సహకారంతో, రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం ఆధ్వర్యంలో జీవి రామారావు సారథ్యంలో 27 స్పీడ్ కమర్షియల్ కుట్టు మిషన్లు పంపిణి కార్యక్రమం విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకటరావు ముఖ్య అతిథిగా విచ్చేసారు. లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో హై స్పీడ్ కమర్షియల్ కుట్టుమిషన్ దాదాపుగా 35 వేల విలువ చేస్తుందని, దాదాపు తొమ్మిదిన్నర లక్షల విలువగల 27 కుట్టుమిషన్లను సిఎస్ఆర్ నిధుల నుంచి ఇచ్చినందుకు పోలవరపు ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు దశాబ్దాల క్రితం కోల్ ఇండియాకు ఛైర్మన్‌గా ఒక తెలుగు వారు ఉన్నారని, ఇప్పుడు మళ్ళి పోలవరపు ప్రసాద్ ఛైర్మన్‌గా ఉన్నారని తెలిపారు. ఆయన హయాంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎనికేపాడులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం ఎదురుగా ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిలో హైటెక్స్ లాంటి కన్వెన్షన్ సెంటర్, రూమ్స్ కట్టించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. దీని ఆవశ్యకతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లానని తెలిపారు. ఎనికేపాడు లోని ఎన్టీఆర్ విగ్రహం వెనుక ఉన్న ఇరిగేషన్ స్థలంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు నిధులు కేటాయించాలని సీఈఓ శివశంకర్‌ను కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే మంచి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఎనికేపాడులో రాబోతోందన్నారు. ఎనికేపాడులోని ఎకరంన్నర స్థలంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవన నిర్మాణం త్వరలోనే చేయనున్నట్లు చెప్పారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం ఎదురుగా ఉన్న 15 ఎకరాల స్థలంలో హైటెక్స్‌లాంటి కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సీఎం దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ ఆంధ్ర ప్రదేశ్ ఫౌండేషన్ సీఈఓ శివశంకరరావు, ప్రోగ్రాం చైర్మన్ రావూరి సుబ్బారావు, రోటరీ క్లబ్ నిర్వాహకులు టిఎస్ ఆర్ కే ప్రసాద్ జీవీ రవిబాబు, విజయ భూషణ్ కుమార్, గన్నె వెంకట్రావు, గన్నె సీతా రామారావు, సురేష్ బాబు, విజయవాడ రూరల్ మండల అధ్యక్షులు గోద్దల్ల చిన్న రామారావు, నాయకులు గూడవల్లి నరసింహారావు, కొల్లా ఆనంద్ దాసరి మహేష్, దాసరి సాయి, రామారావు, గుజ్జర్లపూడి బాబురావు, కోనేరు సందీప్, సాంబూ పాల్గొన్నారు.

హాస్టల్‌లో కొనసాగుతున్న మరమ్మతులు

విశాలాంధ్ర-కూచిపూడి: కృష్ణాజిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ, వెనకబడిన తరగతుల శాఖల ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల మరమ్మతులు కోసం నిధులు కేటాయించారు. దీనిలో భాగంగా మొవ్వ మండలంలోని ఎస్సీ, బీసీ హాస్టల్‌లో మరమ్మతులకు ఆయా శాఖలు నిధులు విడుదల చేయడంతో పనులు ప్రారంభించారు. హాస్టల్స్‌లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, మంచినీటి సౌకర్యం, విద్యుత్ మరమ్మతులు, ఫ్లోరింగ్ అభివృద్ధి, అవసరమైన మేర ప్రహరీ గోడల నిర్మాణం లాంటి పనులకు అధికారుల పర్యవేక్షణలో కాంట్రాక్టర్లు కొనసాగిస్తున్నారు. కూచిపూడి ఎస్సీ బాలికల హాస్టల్‌లో అధికారిణి శైలజ పర్యవేక్షణలో ఆరు లక్షల రూపాయ లతో కాంట్రాక్టర్ కైతేపల్లి నాని పనులు వేగవం తంగా సాగుతున్నాయి. అలాగే బీసీ బాలికల హాస్టల్‌కు 7 లక్షల రూపాయలు కేటాయించటంతో త్వరలో ఇన్చార్జి హాస్టల్ వార్డెన్ (అంగలూరు) పర్యవేక్షణలో పనులకు శ్రీకారం చుట్టనున్నారు. అలాగే మొవ్వ బీసీ బాలురు హాస్టల్‌కు 9 లక్షల రూపాయలు, ఎస్‌సి బాలుర హాస్టల్‌కు 10.50 లక్షల రూపాయలు, ఎస్సీ బాలికల హాస్టల్‌కు 9.06 లక్షల రూపాయలు కేటాయించడంతో ఆయా వసతి గృహాల అధికారులు ఏ భాస్కరరావు, జి శామ్యూల్, టి.వెంకటేశ్వరమ్మల పర్యవేక్షణలో కాంట్రాక్టర్ కోటేశ్వరరావు (మచిలీపట్నం) పనులు కొనసాగుతున్నాయి.

తెలుగురావుపాలెంలో గ్రామసభ

విశాలాంధ్ర - ఘంటసాల: మండల పరిధిలోని తెలుగురావుపాలెం పంచాయతీ నందు సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు అధ్యక్షతన గ్రామ సభ గురువారం నిర్వహించారు. గ్రామ సభలో తెలుగురావు పాలెం మైనర్ పంచాయతీ అవటంవల్ల నిధులు కొరత వలన పంచాయతీ పరిధిలో ఉన్న చెరువులను, పబ్లిక్ ఆప్షన్లో చెరువులు పాటలు నిర్వహించాలని గ్రామస్తులు కోరారు. సర్పంచ్ చెరువులు సొసైటీల పరిధిలో ఉండటం వలన పబ్లిక్ ఆప్షన్ సాధ్యసాధ్యలను చూసి పై అధికారులకు తెలియజేస్తామన్నారు ఈ గ్రామ సభలో పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది మాజీ సర్పంచ్ ఆరుంబాక రవి గ్రామస్తులు పాల్గొన్నారు.

దాతృత్వాన్ని అందిపుచ్చుకొని గొప్ప స్థాయికి ఎదగాలి: హెచ్ఎం

విశాలాంధ్ర - ఘంటసాల: మండల పరిధిలోని గోగినేనిపాలెం ఎన్ జి.రంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2018లో 10వ తరగతిలో ప్రథమ స్థానం పొందిన గంద్ర నవ్యకు రూ.20వేలు, 2019 విద్యా సంవత్సరంలో 10లో ప్రథమ స్థానం పొందిన వేములమడ సాత్వికకు రూ.30 వేలు నగదు బహుమతులను స్వర్గీయ పిన్నమనేని వెంకయ్య జ్ఞాపకార్థం, వారి కుమారుడు పాఠశాల పూర్వ విద్యార్థి, పాఠశాల భవన పునర్నిర్మాణ దాత డా.పిన్నమనేని లెనిన్ పంపించగా, ఆ మొత్తాన్ని చిన్న కళ్ళేపల్లి వాస్తవ్యులు, ప్రస్తుత పాఠశాల తల్లిదండ్రుల కమిటీ కో-ఆప్షన్ సభ్యులు మాలింపాటి పిచ్చేశ్వరరావు చేతుల మీదుగా, ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావుకు అందించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గొప్ప మనసుతో, దాతృత్వంతో దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగపరచుకొని విద్యార్థులందరూ భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ కో-ఆప్షన్ సభ్యులు మాలెంపాటి పిచ్చేశ్వరరావు మాట్లాడుతూ దాతలు డా పిన్నమనేని లెనిన్ పాఠశాల అభివృద్ధి కోసం గతంలో కూడా ఎన్నో రకాలుగా కృషి చేశారన్నారు. వారు అందించిన సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులందరూ ఉన్నత స్థితికి ఎదిగి, మంచిగా స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

హైందవ సభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గన్నవరం: హిందూ దేవాలయా లకు స్వయం ప్రతిపత్తి, దేవాలయాల సంరక్షణ డిమాండ్‌తో జనవరి 5న విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హైందవ శంఖారావం సభను జయప్రదం చేయాలని గన్నవరం శాసనస భ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ పిలుపుని చ్చారు. కేసరపల్లిలో జరగనున్న హైందవ శంఖారావం సభ ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదోని ఎమ్మెల్యే పార్థసారధిని అభినందించారు. గత 15 రోజులుగా పార్థసారధి ఇక్కడే ఉండి ఏర్పాట్లు బాగా చేశారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా తనవంతు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు.

నడక పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు ఎస్ఈఆర్ఎం ఉన్నత పాఠశాల ఆవరణలో గల వాకింగ్ ట్రాక్‌లో గురువారం ఉద యం గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ వారితో వాకర్స్ గవర్నర్ వాకర్ సనక సుబ్బారావు మన ఆరోగ్యం మన నడకలో వుందని, వాకింగ్ వలన కలుగు ఆరోగ్య, మానసిక ప్రయోజనాలు గురించి అందరికీ తెలియజేశామని గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సభలతోనే భూ సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-పమిడిముక్కల: రైతుల భూ సమస్యల పరిష్కారం గ్రామ సభల ద్వారానే సాధ్యమని గ్రామ సభల నోడల్ అధికారి ఎం.ఫణి దూర్జటి అన్నారు. గురువారం శ్రీరంగపురంలో జరిగిన రెవిన్యూ గ్రామ సభలో ఐదు అర్జీలు వచ్చాయని తహశీల్దార్ నవీన్ కుమార్ తెలిపారు. డీటీ ఏసుపాదం, సర్వేయర్, వీఆర్వో, గ్రామస్తులు పాల్గొన్నారు.

అచ్చంపాలెంలో గ్రామసభ

విశాలాంధ్ర - ఘంటసాల: ఘంటసాల మండల పరిధిలోని అచ్చంపాలెం గ్రామపంచాయతీ నందు సర్పంచ్ గాజుల నాగ శ్రీనివాసరావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ గ్రామ సభలో సమస్యలు గురించి, అభివృద్ధి పనుల గూర్చి ప్రణాళిక వేశారు తదుపరి నిధులు కొరతను బట్టి గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ సమస్యలను నిరోధిస్తూ తగిన విధంగా నడుచుకుందామని సర్పంచ్ గాజుల శ్రీనివాసరావు తెలిపారు ఈ సభలో గ్రామ సెక్రెటరీ గ్రామస్తులు పాల్గొన్నారు.

కనులపండువగా స్వామివారి కల్యాణం

విశాలాంధ్ర-అవనిగడ్డ: స్వామివారి శాంతి కల్యాణం ఆలయ అర్చకులు చూడ ముచ్చటగా నిర్వహించారు. మండల పరిధిలోని పులిగడ్డ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం శ్రావణ నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారి శాంతి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి కల్యాణంలో పదిమంది దంపతులు పీట్ల పైన కూర్చుని స్వామి కళ్యాణం నిర్వహించగా మండల నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి శాంతి కల్యాణం తిలకించి తీర్థ అన్నప్రసాదాలను స్వీకరించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో 4,000 మంది భక్తులు పాల్గొన్నారు.

గ్రామ సభలతో సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-అవనిగడ్డ: గ్రామ సభల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని పులిగడ్డ సర్పంచ్ విజయభాస్కర్ అన్నారు గురువారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఆయన మాట్లాడుతూ పంచాయతీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేశారు పల్లె పండుగ కార్యక్రమంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా సిసి రహదారుల నిర్మాణం చేసిందని గ్రామ అభివృద్ధికి పంచాయతీ ప్రజలు కూడా సహకరించాలని అన్నారు గ్రామస్తులకు మంచినీటి పథకాల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నట్లు గ్రామంలో పలు వార్డుల్లో మురుగునీటి ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ పూడిక తీత పనులు చేపడుతున్నామని అన్నారు అవనిగడ్డ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గొర్రు ముచ్చు ఉమా అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు గ్రామస్తులు పంచాయతీ వార్డు సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సంస్కృతికి నిండుదనం రంగవల్లులు : కొమ్మారెడ్డి

విశాలాంధ్ర - బంటుమిల్లి : తెలుగువారి సంస్కృతీ సంప్రదాయానికి నిదర్శనం ఇంటి ముందు రంగవల్లుల ముగ్గులని, ఆ సంస్కృతిని మనం కాపాడుకోవాలని కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అన్నారు. హైస్కూల్ ఆవరణలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థినీలకు పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ దంపతుల పర్యవేక్షణలో గురువారం రంగవల్లుల ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు తోపాటు మన దేశ సంస్కృతీ సంప్రదాయాలను కూడా తెలుసుకోవలసిన బాధ్యత ఉందన్నారు. ఇంటి ముందు ముగ్గులు వేయడం వల్ల ఆ ఇంటివారికి ఎటువంటి అంటువ్యాధులు సోకవని, విష పురుగులు క్రిమికీటకాలు దరిదాపుల్లోకి రావని, ఇంటి ఆవరణ అందాన్ని పెంచుతుందని పూర్వం పెద్దలు అంటుండేవారన్నారు. ప్రతి సంవత్సరం కొమ్మారెడ్డి పాఠశాలలో సంక్రాంతి పర్వదినాన్ని తెలియపరుస్తూ విద్యార్థినీలతో రంగవల్లుల ముగ్గులు పోటీలను నిర్వహిస్తూ సంక్రాంతి సంస్కృతి వాటి విశిష్టత గురించి అవగాహన కల్పిస్తారని కిషోర్ తెలిపారు. ఈ రంగవల్లుల ముగ్గుల పోటీలో 134 మంది విద్యార్థినిలు పాల్గొనగా అర్.అమృత (10వ తరగతి) ప్రథమస్థానం, సిహెచ్ రేణుక (9వ తరగతి) ద్వితీయస్థానం, పి.మోక్ష ప్రవల్లిక (7వ తరగతి) ప్రథమస్థానం, జె హర్షిణి (6వ తరగతి) ద్వితీయ స్థానాన్ని సాధించారన్నారు. అలాగే 13 మంది విద్యార్థినీలకు కన్సొలేషన్ బహుమతులు ప్రకటించారన్నారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా జి.విజయలక్ష్మి, పి.వెంకటలక్ష్మి, ఎం.రమ్యకృష్ణ, బి.హరిణి వ్యవహరించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కెవిఎస్ విజి శోభ, ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివాసరావు, వ్యాయమ ఉపాధ్యాయులు కందుల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నామినేటెడ్,పార్టీ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో రానున్న కాలంలో తమ సామాజిక వర్గానికి నామినేటెడ్, పార్టీ పదవుల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని కూటమి ప్రభుత్వానికి సూచించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరిని కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ,కురుమ,కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో తమ సంఘం సభ్యులతో కలసి వినతి పత్రం అందజేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల జనాభా కలిగి, బీసీ కులాలలో అత్యధిక జనాభా కలిగి ఉన్నామన్నారు. రాయలసీమలో అనేక పార్లమెంటు,అసెంబ్లీ నియోజకవర్గాల్లో గెలుపోటములను నిర్ధారించగలిగిన కురుబలను గుర్తించి 1ఎంపి,2 ఎమ్మెల్యే పదవులు ఉన్నాయని అందులో ఒక మంత్రి పదవి, కొన్ని నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత ఇచ్చిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రధానంగా గుడికట్ల పూజారులు, గొరవయ్యాలకు 10 వేలు గౌరవ వేతనం, తిరుమలలో కనక భవనం నిర్మాణం కొరకు ఐదు ఎకరాల స్థలము, చిత్తూరు జిల్లాలో కురుబలను గుర్తించి ఎమ్మెల్సీ, రాజ్యసభ ఒకటి కేటాయించవలసిందిగా కోరామన్నారు. గొర్రెలకు,గొర్రెల కాపరులకు ఉచిత భీమా సౌకర్యం ప్రభుత్వం తరపున కల్పించాలని, తెలంగాణ ప్రభుత్వం తరహాలో గొర్రెల పెంపకానికి లోను కేటాయించి సబ్సిడీ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. అందుకు సానుకూలంగా స్పందించి పార్టీలో, ప్రభుత్వంలో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. అమెను కలసి వారిలో సంఘం ప్రధాన కార్యదర్శి వశేకేరి లింగమూర్తి, రాష్ట్ర అధికార ప్రతినిధి చిరుతల విశాల్ గౌడ్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణం రెడ్డి పల్లి కాటమయ్య, కురుబ యువత ప్రధాన కార్యదర్శి దండు కేశవ, కురుబ యువత ఉపాధ్యక్షులు బండి కాశి, వశేకేరి శివ ఉన్నారు.

శంఖారావాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఈ నెల 5వ తేదీన విజయవాడ సమీపంలో జరగనున్న హైందవ శంఖారావం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కరపత్రాలు పంపిణీ చేస్తూ పిలుపునిచ్చారు గురువారం మండల పరిధిలోని పులిగడ్డ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దేవాలయాలను రక్షించుకుందాం అనే కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన పిలుపుమేరకు హైందవ శంఖారావం సభకు లక్షలాదిగా హిందూ ప్రజలు తరలిరావాలని కరపత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బసవశంకర్ గరికిపాటి వీరాంజనేయులు ఏడుకొండలు గుమ్మడి నరసింహారావు తో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మాచార్యులు భక్తులు భారీగా పాల్గొన్నారు.

దేశ గతిని మార్చిన మహనీయుడు మన్మోహన్ సింగ్: యలమంచిలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారతదేశ గతిని ప్రగతి వైపు మరల్చిన మహనీయుడు మన్మోహన్ సింగ్ అని మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ అన్నారు. గుంటూరు నగరంలోని భారతీయ విద్యా భవన్ నందు మన్మోహన్ సింగ్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా యలమంచిలి శివాజీ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యలమంచిలి శివాజీ మాట్లాడుతూ తాను ఎంపీగా ఉన్నప్పుడు అనేక పార్లమెంటరీ ఫైనాన్స్ స్థాయి కమిటీలలో సభ్యునిగా మన్మోహన్ సింగ్తో అనేక సందర్భాలలో కలిసి పని చేసే అదృష్టం దక్కిందన్నారు. ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ రవి వడ్లమాని మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా దేశంలో పేదలకు పని కల్పించి, పేదరికాన్ని పారద్రోలేందుకు కృషి చేశారన్నారు. భారతీయ విద్యా భవన్ కార్యదర్శి పి. రామచంద్ర రాజు, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరెడ్డి, గాయకులు గజల్ శ్రీనివాస్, సాహితి సమాఖ్య రాష్ట్ర కన్వీనర్. ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, రెడ్క్రాస్ కాకినాడ జిల్లా చైర్మన్ వైడి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

రోట ఫెయిర్ గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర -విజయవాడ లబ్బీపేట : పోలియో నిర్మూలనకు తమ వంతుగా విరాళాలు సేకరించేందుకు రోటా ఫెయిర్ రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్ టౌన్ అధ్యక్షులు గుడిపాటి కిషోర్ బాబు తెలిపారు. పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. బందరు రోడ్డులోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈనెల మూడవ తేదీ నుంచి నిర్వహించనున్న రోట ఫెయిర్ కు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు గుడిపాటి కిషోర్ బాబు మాట్లాడుతూ లబ్బీపేట లోని ఎస్ ఎస్ కన్వెన్షన్ సెంటర్లో ఈనెల మూడవ తేదీ నుంచి మూడు రోజులపాటు రోటా ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫెయిర్లో సుమారు 120 స్టాల్స్ ఏర్పాటు చేయనున్నామని పదివేల మంది సందర్శకులు ఫెయిర్ ని వీక్షించే ఏర్పాట్లు చేశామన్నారు. ఈ ఫెయిర్ నిర్వహణ ద్వారా వచ్చిన నగదును దేశంలో పోలియో నిర్మూలనకు అందిస్తామని తెలియజేశారు. సమాజ సేవలో రోటరీ క్లబ్ ముందంజలో ఉంటాయని సమాజ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం రోటా ఫెయిర్ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ లు అమూల్య శ్రీనివాస్ చిన్నం మధు బాబు మాట్లాడుతూ ఈ రొటా ఫెయిర్ లో వన్ గ్రామ్ గోల్డ్ ఐటమ్స్, దుస్తులు గార్మెంట్స్ లెదర్ ఉత్పత్తులు ఫర్నిచర్ ఎలక్ట్రానిక్స్ కిచెన్ వేర్ కార్లు బైకులు కన్జ్యూమర్ డ్యూరబుల్స్ నాన్ డ్యూరబుల్స్, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గంటకు ఒక లక్కీ డిప్ నిర్వహిస్తామని ఆ లక్కీ టిప్ ద్వారా వచ్చిన నగదును కూడా పోలియో నిర్మూలనకు వినియోగిస్తామని తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా ఈ ఫెయిర్ నిర్వహిస్తున్నామని ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. విలేకరుల సమావేశంలో క్యూరిక్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ఆనంద్ రెడ్డి,కమిటీ సభ్యులు నాని, అమిత్, ఉదయ్, పోకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

అమరవీరుల త్యాగాలు స్మరించుకోవాలి: మూల్పూరు

విశాలాంధ్ర-గన్నవరం: నేటి తరం అమరవీరుల త్యాగాలు స్మరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే మూల్పూరు బాలకృష్ణా రావు అన్నారు. గన్నవరం మండలం కేసరపల్లిలో కామ్రేడ్ జాస్తి బసవరావు 74వ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణారావు మాట్లాడుతూ ఆయన పేద ప్రజల కోసం పని చేశారన్నారు. కేసరపల్లిలో హరిజనులను దేవాలయం ప్రవేశం కల్పించారన్నారు. పేదల కోసం తూటాలకు బలయ్యాడని గుర్తు చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రం రాష్ట్రాన్ని అన్యాయం చేస్తుందన్నారు. కమ్యూనిస్టు పార్టీల పోరాటాలు వ్యక్తులపై కాదని పాలకుల విధానాలపై చేస్తున్నాయన్నారు. మోదీ గత ఎన్నికల్లో నల్లధనం వెలికితీసి పేదలకు పంచుతామన్నారు. ఇప్పుడు కార్పొరేట్లకు దోచిపెట్టి పేద ప్రజలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. సీపీఎం కార్యదర్శి ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్యాయం చేస్తుందని, విభజన హామీలు రైల్వే జోన్, పోలవరం, వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి, కడప ఉక్కు పరిశ్రమ కేంద్ర ప్రభుత్వం పూర్తి చేయాలని అన్నారు. కేసరపల్లి లోజాస్తి బసవరావు 74 వర్ధంతి బుజ్జి ఆధ్వర్యంలో జరిగిందని గ్రామ పెద్దలు జరుపుతామని తెలిపారు. మాజీ ఎంపీపీ పొట్లూరి బసవరావు, బుద్ధవారం సర్పంచి బడుగు బాలమ్మ, బుజ్జి, బడుగు మరియదాసు, ఏసుదాసు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ అసామాన్య నాయకుడు: మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: సామాన్యుల గురించి ఆలోచించే అసామాన్య నాయకుడు పవన్ కళ్యాణ్ అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం కోడూరు మండలం ఊటగుండం గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరారు. ఊటగుండం నుంచి భారీ ర్యాలీగా వచ్చిన వైసీపీ నాయకులు కోడూరు, అవనిగడ్డ సెంటర్లలో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అవనిగడ్డలోని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కార్యాలయంలో ఆయన సమక్షంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కూరాకు సురేష్ సహా మరో 80 మంది జనసేనలో చేరారు. వారికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ జనసేన కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేయాలని పిలుపునిచ్చారు. అతి సామాన్యుడు, కష్టాల కడగండ్లలో ఉన్న తీరప్రాంత రైతాంగానికి ప్రతినిధిగా పొలంలో పనిచేసుకుంటున్న సామాన్య రైతు దేవనబోయిన వెంకటేశ్వరరావును ఎంపిక చేసి కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ బడుగు బలహీన వర్గాలకు ఇచ్చే అత్యధిక ప్రాధాన్యతకు ప్రత్యక్ష నిదర్శనం అన్నారు.

టిడ్కో ఇళ్లు తక్షణమే కేటాయించాలి

విశాలాంధ్ర - విజయవాడ: పేదలకు ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు తక్షణమే కేటాయించాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు కోరారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంత ఇంటి కల నెరవేరుస్తామని ఇళ్లు లేని పేద, మధ్యతరగతి వారికి గూడ కల్పిస్తామని సుమారు ఏడు సంవత్సరాల క్రితం నాటి తెలుగుదేశ ప్రభుత్వం ఇళ్ళు లేని పేదప్రజలకు టిడ్కో ద్వారా రూ.25000, రూ.50,000, లక్ష రూపా యలు డిపాజిట్లు కట్టించుకుని ఇళ్ళు ఇప్పటికీ కేటాయిం చకపోవడం దురదృష్టకరమన్నారు. తరువాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కాలయా పన చేయటం తప్ప ఇళ్ళు కేటాయించకపోవడంతో ఇళ్ల కోసం డిపాజిట్ చేసుకున్న వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. కేవలం రంగు మాత్రమే వేయించి లబ్ధిదారులకు పంపిణీ చేయలేదని అన్నారు. అధికారం లోకి ఎవరువచ్చిన గత ప్రభుత్వం చేపట్టిన తీర్మానాలు, నిర్ణయాలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందన్నారు. పూర్తి స్థాయిలో నిర్మాణాలు పూర్తి చేసిన ఇంతవరకు కాంట్రాక్టులకు బిల్లులు కూడా చెల్లించలేదని, వెంటనే బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇల్లు నిర్మాణాలు కోసం లబ్ధిదారులు బాండ్లుతో బ్యాంకుల వద్ద ప్రభుత్వం తీసుకున్న రుణాలు చెల్లించాలని లబ్ధిదారులపై తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని తెలి పారు. నగరంలో రుణాలు చెల్లించాలని బ్యాంకు నుంచి నోటీసులు కూడా జారీ చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఇల్లు కేటాయించకుండానే

రుణాలు చెల్లించాలని బ్యాంకులు ఒత్తిడి
సీపీఐ నగర కార్యదర్శి కోటేశ్వరరావు

రుణాలను తిరిగి ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. సొంత ఇంటి వసతి ఏర్పడుతోందనే గంపెడాశతో పేద,మధ్యతరగతి ప్రజలు వారి వద్ద డబ్బులు లేకపోయినా వడ్డీకి అప్పు చేసి డిపాజిట్లు కట్టారు. ఇప్పటివరకు సొంత ఇంటి కల నెరవేరక పోగా వడ్డీకి తీసుకువచ్చిన అప్పులు చెల్లించలేక అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే సుమారు 90 శాతం పనులు పూర్తి పూర్తయిన ఇళ్లను వెంటనే మిగిలిన పనులు పూర్తి చేసి విజయవాడ నగరంలో ఎంపిక చేసిన టిడ్కో లబ్ధిదారులు 6,656 మందికి వెంటనే ఇళ్ళు కేటాయించి ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కూటమి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంకా దుర్గారావు, కార్యదర్శి వర్గ సభ్యులు బుట్టి రాయప్ప, మూలి సాంబశివరావు, కెవి భాస్కరరావు, పంచదర్ల దుర్గాంబ, అప్పురుబోతు రాము, కొట్టు రమణారావు పాల్గొన్నారు.

వీఎంసీలో కొత్త సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మినిస్టిరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొని కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరములో నగరపాలక సంస్థ ఉద్యోగస్తులు, కార్మికులందరు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. కొత్త సంవత్సరములో ఉద్యోగులకు ఉన్న అన్ని సమస్యలు పరిష్కారం అవ్వాలని ఆకాంక్షించారు. తమ పరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దారా రాంబాబు, కార్యదర్శి ఎస్వీవీఎస్ చలం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్ది రాజా, యూనియన్ ఉపాధ్యక్షులు టీవీఎస్ఎన్.మురళీకృష్ణ, వరప్రసాద్, సహాయ కార్యదర్శి టి.ప్రతాప్‌కుమార్, జగదీష్‌బాబు, కోశాధికారి చదల నాగరాజు, ముఖ్య సలహాదారులు వివిఎన్‌వి.రమణారెడ్డి, కార్యవర్గ సభ్యులు జి.వెంకటేశ్వరావు, కిరణ్, రాజేంద్ర చేతన్, అశోక్‌కుమార్, ఎస్.శ్రీనివాసరావు, సోమి శ్రీను, గోపాలకృష్ణ, కిషోర్ కుమార్, కే.రత్నకుమార్ పాల్గొన్నారు.

పరవశింపజేసిన చిత్ర గీతాలాపన

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ఎన్టీఆర్ ప్రణవి మ్యూజికల్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం కళావేదికపై జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతల మదిని పరవశింప చేసింది. అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు కారుమంచి రాజు పర్యవేక్షణలో దూరదర్శన్ మేకప్ మాన్ నిర్వహణ చేశారు. గాయనీ గాయకులుగా రూపశ్రీ, సుహాసిని, డేవిడ్ రాజు, జయప్రభ, సాయిబాబా, జోషి, శ్రీనివాస రావు, బ్రహ్మాలు ఆరేసుకోబోయి పారేసుకున్నావు, అమ్మా అని పిలిచినా ఆలకించవేమమ్మా, చందురుని మించు అందమొలికించు, మత్తు వదలరా నిద్దుర, నా మది నిన్ను పిలిచింది గానమై, సన్నగాజులోయ్, కన్నుల్లో నీ బొమ్మ చూడు వంటి పలు చిత్రాలలోని పాటలను రస రమ్యంగా పాడి వినిపించారు.

యువకుడి హత్య

కొత్త సంవత్సరం నాడు ఓ కుటుంబంలో విషాదం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: నూతన సంవత్సరం తొలి రోజున విజయవాడ రామవరప్పాడులో యువకుడి హత్య కలకలం రేపింది. గుర్తుతెలియని తెలియని దుండగులు కత్తితో దాడి చేసి హతమార్చారు. ఈ ఘటన గురువారం విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే ... రామవరప్పాడు పటేల్‌నగరకు చెందిన బంటుపల్లి వైకుంఠం(30) కూలీ పనులు చేస్తుంటాడు. ఈనెల 1వతేదీ రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. దుస్తులు మార్చుకుని తిరిగి బయటకు వచ్చాడు. గుర్తుతెలియని దుండగులు అతని భుజం పై కత్తితో దాడి చేశాడు.

ఆ కత్తిగాయలతోనే నడుచుకుంటూ వస్తూ ఇంటి సమీపంలో పడిపోయాడు. స్థానికులు చూసి వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.

పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. హత్య జరిగిన ప్రదేశంలో సీసీ పుటేజీలో పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఉపాధి అవకాశాల పెంపునకు చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర-పెడన: కలంకారి క్లస్టర్ ఏర్పాటుతో పెడనకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకు రావటంతో పాటు, ఆ రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. మచిలీపట్నం రెవిన్యూ డివిజన్పరిధిలోని పెడనలో కలంకారీ క్లస్టర్ ఏర్పాటుకు గురువారం పరిశ్రమలు, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి అనువైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. పెడనలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆనుకునివున్న స్థలంతో పాటు, కంపోస్ట్ యార్డ్ సైట్‌ను కూడా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్ ఏర్పాటుకు సుమారు 7ఎకరాల స్థలవిస్తీర్ణం అవసరం ఉంటుందన్నారు. క్లస్టర్ ఏర్పాటుతో కలంకారీ రంగంలో మెరుగైన ఉత్పాదకత సామర్థ్యం, నాణ్యత, మార్కెటింగ్సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. ప్రాచీన కాలం నుండి వస్తున్న సాంప్రదాయ పద్ధతులను పరిరక్షించుకోవడంతో ఈ రంగంలో కళాకారులకు మెరుగైన శిక్షణ, ఉపాధి అవకాశాలు కలంకారి క్లస్టర్దోహదపడుతుందని కలెక్టర్ అన్నారు. స్థల పరిశీలనలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆర్. వెంకట్రావు, మచిలీపట్నం ఆర్డిఓ కే.స్వాతి, మున్సిపల్ కమిషనర్ ఎం. గోపాలరావు, తహసిల్దార్ కే. అనిల్ కుమార్ ఉన్నారు.

నా కుటుంబానికి రక్షణ కల్పించండి: లక్ష్మీరాజా

విశాలాంధ్ర, విజయవాడ (గాంధీనగర్) : తాను కుటుంబంతో నివాసం ఉంటున్న ఇంటిని కబ్జా చేయాలని కుట్రలో భాగంగా కొంతమంది తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని నాకూ నా కుటుంబానికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని నగరంలోని సూర్యారావుపేటలో నివాసం ఉంటున్న మానేపల్లి వెంకట లక్ష్మి రాజా ప్రభుత్వానికి ,పోలీసు ఉన్నతాధికారులను వేడుకున్నాడు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొద్ది రోజులు క్రితం ఆసఫ్ ఈశ్వర్ అనే న్యాయవాది మా కుటుంబం యొక్క స్థితిగతులు తెలుసుకొని మీ ఇంటిని మేము కొంటామని కోటి రూపాయలు ఉన్నాయని చెప్పారు. అమ్మే ఆలోచన లేదని ఈ ఇంటిని బాగు చేయించి ఇక్కడే స్థిర పడదాం అని చెప్పడం జరిగింది. అనుకున్న విధంగానే ఇంటిని బాగు చేయించి కుటుంబంతో సూర్యారావుపేటలో ఉన్న తన ఇంటిలో దిగామని అప్పుడు నుండి మా ఇంటి పై దాడులు తీవ్రతరం అయినయి అన్నారు. ప్రతిరోజు ఇంటిపై బ్లేడ్ బ్యాచ్ ,గంజాయి బ్యాచ్ ని పంపించి రాళ్ళు, బీరు బాటిల్స్ విసిరే వారని,నా తల్లికి తలకు గాయం చేశారు కనీసం అంబులెన్స్ కూడా దారి ఇవ్వలేదని మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు . మూడు కోట్లు విలువ చేసే ఇంటిని తక్కువ ధరకి అమ్మాలని తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చేవారని, ఇంటికి అద్దెకు దిగిన వారిని కూడా భయభ్రాంతులకు గురి చేయడంతో అద్దెకిచ్చిన వారు కూడా ఖాళీ చేసి వెళ్లిపోయారని ఎవరు కూడా భయపడి అద్దెకి దిగడం లేదని.మా కుటుంబంలో దాడులు పెరిగిపోయాయని నాకు మా కుటుంబానికి ప్రాణహాని ఉందని సెప్టెంబర్‌లో సూర్యారావుపేట ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్ళామని అక్కడ ఎస్ఐ,ఎస్ఐ కంప్లైంట్ తీసుకుపోగా నాపై అసభ్యంగా మాట్లాడి పంపించేశారు అని అన్నారు.నగర పోలీస్ కమిషనర్ ఆఫీస్ కి కూడా వెళ్ళినివ్వడం లేదని అనుచరులతో మమ్మల్ని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు.నాకు నా కుటుంబానికి అన్యాయం జరిగిందని దీనిపై ముఖ్య మంత్రి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్,నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ పరంగా నాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : సంక్రాంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు, పశు సంవర్ధక, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో కోడిపందేల నిర్వహణ నిషేదం పై తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా కోడిపందేలు నిర్వహించకుండా సంబంధిత అధికారులు పటిష్ట చర్యలుచేపట్టాలన్నారు. ఇందుకోసం అధికారులతో కూడిన డివిజన్, మండల, గ్రామ స్థాయి టీములను ఏర్పాటు చేసి కోడిపందేలు నిర్వహించకుండ నిలువరించేందుకు పకడ్బందీ ప్రణాళికను రూపొందించాలన్నారు. కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. కోడిపందేలుజరుగుతున్నాయన్న సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగు చర్యలు తీసుకోవాలని, గతంలో కోడిపందేలు నిర్వహించినట్లు తెలిసిన ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించాలని, ఆదేశాలు అతిక్రమించిన వారిపై 10ఏపి గేమింగ్ యాక్ట్ 1974, సెక్షన్ 34 జంతుహింస నివారణ చట్టం ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, బెట్టింగులు, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలని చెప్పారు. గత సంవత్సరంలో కోడి పందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు.

జాతీయ వాలీబాల్ పోటీలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్,ఉమ్మడి కృష్ణా జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సంయుక్తంగా నగరంలో నిర్వహిస్తున్న 68వ అండర్ 19 బాలి కల స్కూల్ గేమ్స్ జాతీయ వాలీబాల్ పోటీలు విజయ వంతంగా నిర్వ హించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మి నరసింహారావు కోరారు. గురువారం పింగళి వెంకయ్య సమా వేశ మందిరంలో జాతీయ వాలీబాల్ పోటీల నిర్వహణ కమిటీల సమా వేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ పోటీలు స్థానిక పి .బి సిద్దార్థ కళాశాల మైదానంలో జరుగుతాయని, క్రీడాకారిణిలతో సోదరభావంతో మెలగాలని, వారికి కుటుంబ వాతావరణం కల్పించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి.భానుమూర్తి రాజు మాట్లాడుతూ ఈ జాతీయపోటీల్లో 26 రాష్ట్రాల బాలికల జట్లు పాల్గొంటున్నా యని చెప్పారు.అన్ని రాష్ట్రాల జట్టుకు స్థానిక హోటల్ లలో ఉచిత బస ఏర్పాటు చేస్తున్నామని వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి రక్షణ ఏర్పాటు చేస్తున్నామని తెలి పారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చేవారు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా రైల్వే స్టేషన్,బస్ స్టాండ్ లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. పోటీలు జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్నిలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని అన్ని ఏర్పాట్లు పరిశీలిస్తున్నారని తెలిపారు.జిల్లా కార్యదర్శి వి. రవి కాంత మాట్లాడుతూ పోటీలకు 4 కోర్టులను ఏర్పాటు చేస్తున్నా మని, అందులో రెండు ఫ్లడ్ లైట్ల ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పోటీలు తికించడానికి వచ్చే ప్రేక్షకులకు కోసం గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పోటీలు లీగ్ కమ్ నాక్ అవుట్ పద్ధతిలో జరుగుతాయని,ప్రతి రోజు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 10 గంటల వరకు పోటీలు జరుగుతాయని వివరించారు. రాష్ట్ర స్కూల్ గేమ్స్ సంయుక్త కార్యదర్శి కె.వి.రాధా కృష్ణ, ఎ.పి.రాజు, వ్యాయామ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, Jayantilal Heena Kumari (Old Name), W/o. Abhishek Jain, residing at D.No. 1-1-151/6A, Block 509, Kousthuba Nivas, Kummaripalem Centre, Vijayawada West, NTR District, A.P.-520012. I Changed my name to **Heena Kumari** (New Name) Hence forth I will be known as **HEENA KUMARI**

కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లేది పుస్తక పఠనం

విశాలాంధ్ర బ్యూరో-మచిలీ పట్నం : కలెక్టరేట్‌లోని ప్రజా ఫిర్యాదుల వేదిక మందిరంలో కలెక్టర్ డీకే. బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ కలిసి రెండు బీరువాలతో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పండుగలు, ముఖ్యమైన సందర్భముల్లో కలవడానికి వచ్చినపుడు తెచ్చే పుష్పగుచ్ఛాలు, మొక్కలు, స్వీట్స్, శాలువాలకు బదులుగా ఉపయోగపడే మంచి పుస్తకాలను తనకు కానుకగా అందించాలని, వాటిని అవసరమైన వారు చదువుకునేందుకు వీలుగా భద్రపరచడం జరుగుతుంద న్నారు. పుస్తక పఠనం ప్రతి ఒక్కరిని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుందన్నారు జిల్లా కలెక్టర్ చేసిన ఈ ప్రయత్నాన్ని పలువురు అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు, కె. ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఉద్యాన శాఖ అధికారిణి జె. జ్యోతి, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పిడి. విజయలక్ష్మీ, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

విశాలాంధ్ర-వత్సవాయి: అక్రమ రవాణా, బాల్యవివాహాలు అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలో ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి మరియు ఎసిడి పిఓ నాగమణి ఆధ్వర్యంలో కిషోర్ వికాసం రెండవ విడత విలేజ్ లెవెల్ రిసోర్స్ పర్సన్స్‌కి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోరీ బాలికలకు నాణ్యమైన విద్య సంపూర్ణ ఆరోగ్యం ఆహారం లింగ వివక్షత నైపుణ్యం ఉపాధి ఆత్మరక్షణ మానవ అక్రమ రవాణా బాల్యవివాహాలు అరికట్టడం లైంగిక వేధింపుల నుండి రక్షణ వ్యక్తిగత రుతుస్రావ పరి శుభ్రత మొదలైన విషయాలలో అవగాహన కల్పించారు. ఎంపీడీవో రాంబాబు, స్కూల్ హెచ్ఎం అశోక్ కుమార్, హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ ఉషారాణి, ఆయుష్ డాక్టర్ ప్రియదర్శిని, అడ్వకేట్ బసవరాజు పాల్గొన్నారు.

పెడన కలంకారికి పూర్వవైభవం తేవాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీ పట్నం : పెడనలో కలంకారి క్లస్టర్ ఏర్పాటుకు రెవెన్యూ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి అనువైన స్థలాన్ని గురువారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలిం చారు. కలంకారి క్లస్టర్ ఏర్పాటుతో పెడనకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు ఆ రంగంలో ఉపాధి అవకా శాలు మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్ ఏర్పాటుకు సుమారు 7 ఎకరాల స్థల విస్తీర్ణం అవసరం ఉంటుంద న్నారు. క్లస్టర్ ఏర్పాటుతో కలంకారీ రంగంలో మెరుగైన ఉత్పాదకత సామర్థ్యం, నాణ్యత, మార్కెటింగ్ సోకర్యాలు మెరుగుపడతా యన్నారు. ప్రాచీన కాలం నుండి వస్తున్న సంప్రదాయ పద్ధతులను పరిరక్షించుకోవడంతో ఈ రంగంలో కళాకారులకు మెరుగైన శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కలంకారి క్లస్టర్ దోహదపడుతుందని ఆయన అన్నారు. పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆర్. వెంకట్రావు, మచిలీ పట్నం ఆర్డీఓ కె.స్వాతి, మున్సిపల్ కమిషనర్ ఎం.గోపాల రావు, తహశీల్దార్ కె.అనీల్ కుమార్ పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్ మృతి దేశానికే తీరని లోటు

విశాలాంధ్ర-కూచిపూడి: మాజీ ప్రధాని, పద్మ విభూషణ్ డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకే కాకుండా యావత్ దేశానికి తీరని లోటని ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి, పామర్రు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మొవ్వ మోహనరావు నివాళులర్పించారు. మొవ్వ మండలం కూచిపూడి సెంటర్లోని శాంతి కాంప్లెక్స్‌లో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ ప్రధానిగా 10యేళ్లు పరిపాలించిన మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణలు అమలు చేసి భారత్‌ను ప్రపంచ స్థాయిలోనే అత్యున్నత స్థానంలోకి తీసుకెళ్లిన మహామహులైనగొప్ప ప్రధానిగా అభివర్ణించారు. ఆయన హయాంలోనే జాతీయ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం తీసుకు వచ్చారని, అతి నిరాడంబర జీవితం గడిపిన ప్రధానిగా ప్రతిపక్షాల ప్రశంసలను సైతం పొందారని కొనియాడారు. అయన మృతి కాంగ్రెస్ పార్టీకి, దేశానికీ తీరనిలోటని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిట్టు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు, కూచిపూడి గ్రామ మాజీ సర్పంచ్ మద్దాల నాగభూషణం, మాజీ ఎంపీటీసీ కైలా రామారావు, పమిడిముక్కల మండల అధ్యక్షులు కాగిత సోమేశ్వరరావు, ఉపాధ్యక్షులు నల్లూరి పాపారావు (నాని), జిల్లా ప్రధాన కార్యదర్శి శనగల బ్రహ్మయ్య, నియోజకవర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

లిఫ్టర్లకు ఎమ్మెల్యే అభినందనలు

విశాలాంధ్ర - గుడివాడ : ఇటీవల మైలవరంలో జరిగిన జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు గెలుచు కున్న లిఫ్టర్లను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అభినందించారు. గురువారం స్థానిక ఏలూరు రోడ్డులోని ఫిట్ జోన్ జిమ్ ఆవరణలో ఎమ్మెల్యే వేనిగండ్ల రాము అభినందించారు. మాస్టర్స్, సబ్ జూనియర్స్, జూని యర్స్, విభాగాల్లో వివిధ కేటగిరీల్లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న ఫిట్ జోన్ జిమ్ లిఫ్టర్లు 6బంగారు పతకాలు, నాలుగు రజత పతకాలు, రెండు కాంస్య పతకాలు గెలుచుకున్నట్లు కోచ్ మహమ్మద్ సైదా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లుగా క్రీడా రంగం నిర్వీర్యం అయ్యిందన్నారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించి, క్రీడాంధ్రప్రదేశ్‌గా రూపొందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, టిడిపి నాయకులు గోకవరపు సునీల్, మహమ్మద్ రఫీ, ఫిట్ జోన్ జిమ్ సభ్యులు, బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి యర్రాజీకి అభినందనలు

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : భారత మహిళా అథ్లెట్, విశాఖకు చెందిన క్రీడాకారిణి యర్రాజీ జ్యోతి అర్జున అవార్డుకు ఎంపికవ్వడం తెలుగువారంతా గర్వించదగ్గ విషయమని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. జాతీయ క్రీడా పురస్కారాలను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మన తెలుగు బిడ్డను అర్జున అవార్డుకు ఎంపిక చేయడం సంతోషదాయకమన్నారు. ఈ అవార్డు అథ్లెట్ జ్యోతికి మాత్రమే కాదు మన తెలుగువారి విజయంగా భావించాలన్నారు. క్రీడల పట్ల ఆమెకున్న అంకితభావం, పట్టుదలకు ఈ అవార్డు మంచి ప్రోత్సాహమన్నారు. ఈ సందర్భంగా అర్జున అవార్డుకు ఎంపికైన జ్యోతికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన కోరారు.

మున్సిపల్ కమిషనర్‌కు అభినందనలు

విశాలాంధ్ర - గుడివాడ : నూతన ఆంగ్ల నామ సంవత్సరం ప్రారంభం సందర్భంగా మున్సిపల్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్‌లను మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఅసోసియేషన్ అధ్యక్షులు నవోదయ శ్రీనివాస్, సభ్యులు సయ్యద్ గఫార్, కృష్ణ, కొత్త సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

కీలక మైలురాయి సాధించిన సీఆర్ఐ పంప్స్

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): సుస్థిరత, పున రుత్పాదక ఇంధన పరిష్కారాలపై ఉన్న నిబద్ధతలో కీలక మైలురాయిని సాధించామని సీఆర్ఐ పంప్స్ సగర్వంగా ప్రకటించింది. మగేల్ త్యాలా సౌర్ కృషి పంప్ (ఎం టీ ఎస్ కే పీ) పథకం కింద 7 754 కోట్ల విలువైన 25,000 సోలార్ పంపింగ్ సిస్టమ్స్ సరఫరా చేసేందుకు ముంబయికి చెందిన మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ లో సీఆర్ఐ పంప్స్ అధికారికంగా ఎంప్యానెల్ అయింది. ఈ ఎంప్యానెల్మెంట్తో పునరుత్పాదక ఇంధన పరిష్కారాలు ప్రోత్సహించడం, మహారాష్ట్ర వ్యవసాయ భూభాగాన్ని శక్తివంతం చేయడం, పచ్చదనంతో కూడిన స్థిరమైన భవిష్యత్తుకు దోహదం చేయడంలో సీఆర్ఐ (సీఆర్ఐ) పంప్స్ సిద్ధంగా ఉంది.

గుడివాడలో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక మాంటిసోరి ఇంగ్లీషు మీడియం పాఠశాల కృష్ణాజిల్లా స్థాయి సైన్స్ విజ్ఞాన ప్రదర్శను గురువారం జిల్లా డిఇఓ పి.వి.జె రామారావు, ఆర్డివో బాలసుబ్రహ్మణ్యంలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తిని గుర్తించి వారి భావి జీవితానికి మంచిబాట పరిచే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. విద్యార్థుల జీవితంలో సైన్స్ ఫెయిర్ గొప్ప ప్రభావం చూపుతుందన్నారు. డివైఇఓ శ్రీమతి ఐనంపూడి పద్మారాణి మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ నిర్వహణకు సహకరించిన ఎమ్ఈఓలు, ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు జిల్లా, డివిజన్ స్థాయిలో చేసిన కృషిని వివరించారు. ప్రణాళికా బద్ధంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలు అందరికీ దర్శనీయంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌కు 75 రకాల ప్రదర్శనలు విద్యార్థులు తయారు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మహ్మద్ జాకీర్అహ్మద్, స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పెద్ది శ్రీకాంత్, డివైఇఓ ఐనంపూడి పద్మారాణి, సత్యనారాయణబాబు, కృష్ణా జిల్లాలోని 25 మండలాల ఎమ్ఈఓలు, విద్యార్థులు సబ్జెక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్వహణ కచ్చితంగా జరగాలి: కమిషనర్

విశాలాంధ్ర-విజయ వాడ కార్పొరేషన్ : నగరంలో ఉన్న మరుగుదొడ్లన్నిటి టిలోనూ ఏవిధమైన మరమ్మతులు లేకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. కమిషనర్ పర్యటనలో భాగంగా గురువారం పటమట, బందర్ రోడ్డు, వారధి, నేషనల్ హైవే, లబ్బీపేట వాటర్ ట్యాంక్, ఆర్టీసీ లేబర్ కాలనీ, నైజాం గేట్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ సంబంధిత మరుగుదొడ్లు అన్నిటిలోనూ ఏవిధమైన సమస్యలు లేకుండా చూడటంతో పాటు వాటిని పరిశుభ్రంగా ఉంచుతూ నిత్యం పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. నగరం పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులందరి పర్యవేక్షణలో చెత్త సేకరణ నిత్యం జరిగేలా ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలన్నారు. 44వ డివిజన్‌లోని ఆర్టీసీ లేబర్ కాలనీలో గల ఔట్‌ఫాల్ డ్రెయిన్‌ను పరిశీలించి త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 55వ డివిజన్‌లోని నైజాం గేటు వద్ద ఉన్న ఔట్‌ఫాల్ డ్రెయిన్‌ను పరిశీలించి రైల్వే వారి సమన్వయంతో ఆ డ్రెయిన్ నిర్మించాలన్నారు. ఈ పర్యట నలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్, ఇన్‌చార్జ్ సీఎం హోహెచ్ డాక్టర్ సురేష్‌బాబు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సామ్రాజ్యం పాల్గొన్నారు.

నిర్మలలో ఓరియంటేషన్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర-మంగళగిరి: ఆత్మకూరులోని నిర్మల ఫార్మసీ కాలేజ్ ఆడిటోరియంలో గురువారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. బి ఫార్మసీ ప్రథమ సంవత్సరం, ఫార్మా డి విద్యార్థుల తరగ తుల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని, 428 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాప కులు హాజరయ్యారు. ఓరియంటేషన్ ప్రోగ్రాం ప్రారంభోత్సవానికి డాక్టర్ ఎస్కే ఆశ బేగం, రెగ్యులేటరీ అఫైర్స్ విభాగ అధిపతి స్వాగత ప్రసంగంతో ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ సైకాలజిస్ట్, డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులకు, ప్రేరణాత్మక, సందేశాలతో ఆకట్టు కున్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సిస్టర్ జి నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి పాముల రెడ్డి, డాక్టర్ యు స్పందన, డాక్టర్ నరసింహ నాయక్, జి సాయి శ్రీలక్ష్మి, హెచ్ఓడీలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ టీచర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, నున్న
సర్వసభ్య సమావేశం

మున్సిపల్ టీచర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, నున్న, యొక్క సర్వసభ్య సమావేశం ది 05-01-2025 (ఆదివారం) ఉదయం 10 గంటలకు, నున్నలోని రెడ్డిగారు గెస్ట్ హౌస్ నందు జరుపబడును. కావున సభ్యులందరూ పాల్గొనవలసిందిగా మనవి.

కార్యదర్శి, మున్సిపల్ టీచర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, నున్న

10 నుంచి నారెడ్కో 12వ మెగా ప్రాపర్టీ షో

హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో ఈ నెల 10, 11, 12 తేదీలలో మూడు రోజుల పాటు నారెడ్కో కాపిటల్ జోన్ వారి 12వ మెగా ప్రాపర్టీ షో నిర్వహించనున్నట్లు నారెడ్కో ప్రతినిధులు తెలిపారు. ఈ మెగా షో ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా మున్సిపల్ మంత్రి నారాయణ, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరుకానున్నట్లు తెలిపారు. స్థానిక చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో గురువారం ప్రాపర్టీ షోకు సంబంధించిన పనుల ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రంలోని అతిపెద్ద ప్రాపర్టీ షో అయిన ఈ మెగా ప్రాపర్టీ షోలో 150 స్టాల్స్ ఉంటాయని అన్నారు. ఇల్లు కట్టుకోవాలన్నా... అపార్ట్‌మెంట్ కొనాలన్నా ఈ ప్రాపర్టీ షో ఉపయోగపడుతుం దని ప్రతినిధులు చెప్పారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన అన్ని రకాల మెటీరియల్ లభిస్తాయన్నారు. 12న జరిగే ముగింపు కార్యక్రమానికి మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు ఉచిత ప్రాపర్టీ షోను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాపర్టీషో కమిటీ చైర్మన్ గద్దె తిరుపతిరావు, చుక్కపల్లి రమేష్, స్టేట్ జనరల్ సెక్రటరీ మామిడి సీతారాయ్య, కాపిటల్ జోన్ సెక్రటరీ శ్రీనాథ్, మధుసూదన రెడ్డి, మల్లికార్జునరావు, శ్రీనివాస్ కుమార్ బాబు, దుర్గాప్రసాద్, మాదాల శ్రీనివాస్ బాబు, హరిశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్లోరీ ఆఫ్ క్రైస్ట్ చర్చిలో ఉపవాస కూడికలు

విశాలాంధ్ర-విజయపురిసౌత్: స్థానిక గ్లోరి ఆఫ్ క్రైస్ట్ చర్చిలో డా.రెవరెండ్ దానియేలు ఆధ్వర్యంలో 40 దినాల ఉపవాస ప్రార్థనా కూడికలను గురువారం ప్రారంభించారు.ముందుగా ఆయన చర్చి వద్ద పావురాలను ఎగురవేసి అనంతరం భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రజలకు శాంతి,సమాధానం, క్షేమాన్ని మహోన్నతుడైన దేవుడు కలుగజేయాలని ప్రార్థించారు. సర్వమానవాళి పాడిపంటలతో, సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. గడిచిన 2017వ సంవత్సరం నుంచి ఈ ఉపవాస ప్రార్థన కూడికలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కూడికల ద్వారా అందరూ దేవుని సన్నిధిలో గడిపే అవకాశం లభిస్తుందన్నారు. ముందుగా భక్తులకు ఆయన నూతన సంవత్సర శుభాభి వందనములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ మహిమా దానియేలు, పాస్టర్లు, సంఘ విశ్వాసులు, భక్తులు పాల్గొన్నారు.

ఉమ్రా యాత్రికులకు ఆత్మీయ వీడ్కోలు

విశాలాంధ్ర-దాచేపల్లి: ఉమ్రా యాత్రలో భాగంగా ఆరుగురు ముస్లిం సోదరులు మక్కాకు వెళ్తున్న సందర్భంగా గురువారం ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. దాచేపల్లి నుంచి ఆదాం కుటుంబ సభ్యులు, టైలరు సుభానీ కుటుంబ సభ్యులు ఆరుగురు కలిసి 15 రోజుల యాత్రకు పయనమయ్యారు. వీడ్కోలు పలికిన వారిలో దాచేపల్లి పూర్వ పంచాయతీ మాజీ సర్పంచి తంగెళ్ళ శ్రీనివాసరావు, అంజుమాన్ కమిటీ అధ్యక్షుడు మౌలానా ముస్తఫా, నగర పంచాయతీ కౌన్సిలర్ షేక్ షరీఫ్, మర్కస్ మసీదు ఇమాం మౌలానా యూసుఫ్, షేక్ సైదా మేస్త్రీ తో పాటు పలువురు మత పెద్దలు, ముస్లిం సోదరులు, మత పెద్దలు పలువురు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లకు శిక్షణ

విశాలాంధ్ర-దాచేపల్లి: నగర పంచాయతీ సహా గ్రామీణ మండలంలోని ప్రభుత్వ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులకు గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. నారాయణపురం లోని ప్రభుత్వ జూనియరు కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ తరగతుల్లో విధులు, బాధ్యతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పినాకపాణి, కళాశాల ప్రిన్సిపాల్ టీజే చంద్రశేఖర్ బాబు, సీఆర్పీలు లింకన్, వెంకటేష్, చంద్రమోహన్, కళాశాల అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు, మహాత్మాగాంధీ విద్యాభివృద్ధి ట్రస్టు చైర్మన్ తెలనాకుల సత్యనారాయణ తదితరులు మాట్లాడారు.

మంత్రి టీజీ భరత్‌కు దేగల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్‌ను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఐడీసీ)చైర్మన్ దేగల ప్రభాకర్ గురువారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేగల ప్రభాకర్ టీజీ భరత్‌కు పూలబొకే అందజేసి అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం దేగల ప్రభాకర్ మంత్రి టీజీ భరత్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎంపీ కి కూటమి నాయకులు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-దుర్గి: నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలును గురువారం స్థానిక కూటమి నాయకులు, అధికారులు దుర్గి మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రధాన రహదారిపై కలిసి పూల బొకేలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాచర్ల నియోజకవర్గం,వెల్దుర్తి మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్ళుచూ మార్గమధ్యంలో దుర్గి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆగారు. ఈసందర్భంగా ఆయన అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, టీడీపీ నాయకులు లింగా రమేష్, మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిరుమామిళ్ళ క్రిష్టయ్య, ఎంపీడీఓ శివప్రసాద్, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులిహరి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు, నేతలు గరిణె రమేష్, కటకం రాంమోహనరావు, బూసాని నాగరాజు, జక్కా రమేష్ తదితరులు ఉన్నారు.

నూరు శాతం రాయితీతో సౌర విద్యుత్తు

విశాలాంధ్ర-రెంటచింతల: ఎస్సీ, ఎస్టీలకు నూరు శాతం రాయితీతో సౌరవిద్యుత్తు సౌకర్యం కల్పిస్తున్నట్లు విద్యుత్తు ఏఈ మస్తాన్ వలి వెల్లడించారు. గురువారం స్థానిక అంబేద్కర్ కాలనీలో ఇంటింటికి తిరిగి లబ్దిదారులకు అవగాహన కల్పించారు. మండలంలో ఎస్సీ, ఎస్టీలలో 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్తు వినియోగిస్తున్న గృహదారులందరికి సౌర పలకలు బిగిస్తామన్నారు. ఇప్పటి వరకు 350 మంది దరఖాస్తు చేసినట్లు తెలిపారు. మిగిలిన వినియోగదారులకు కూడా అవగాన కల్పించి ఈనెల 10 లోగా అందరిచేత దరఖాస్తులు పెట్టిస్తామన్నారు. ఇతర వినియోగదారులు కూడా దరఖాస్తు చేస్తే 3 కిలోవాట్స్‌కు రూ.78వేలు, 2 కిలోవాట్స్‌కు రూ.60వేలు, కిలోవాట్‌కు రూ.30వేలు రాయితీ ప్రభుత్వం ఇస్తుంది. మిగిలిన సొమ్ముకు బ్యాంకులలో రుణసౌకర్యం ఉంది అదనంగా తయారైన విద్యుత్తును విద్యుత్తుశాఖే కొనుగోలు చేస్తుందన్నారు. అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవడం అభినందనీయం

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుని, ఇల్లు కట్టించి ఇచ్చిన శాంతి ఆశ్రమ ట్రస్ట్‌ను ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అభినందించారు. వినుకొండ మండలం విఠంరాజుపల్లి ఎస్సీ కాలనీలో పూజ్యశ్రీ హిమాలయ గురువుల ఆశీస్సులతో శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన ముగ్గురు అగ్ని ప్రమాద బాధిత పేదల గృహాలను గురువారం ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ప్రారంభించారు. ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబాలను ఆదుకొని పక్కా గృహాలు నిర్మాణం చేపట్టి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నాగ శ్రీను రాయల్, దాల్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యర్రంశెట్టి రాముకు అభినందన

విశాలాంధ్ర-తాడేపల్లి: జాతీయ కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన తాడేపల్లి ఉండవల్లికి చెందిన యర్రంశెట్టి రాము ని గురువారం వారి కార్యాలయంలో టీడీపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపునేత తోట సాంబశివరావు, ఎస్సీ నేతలు దొప్పలపూడి జ్యోతిబసు, నాగరాజు, బీసీ నేతలు, దేవర ధన భార్గవ, తుపాకుల కోటి, మైనార్టీ నేతలు భాషా, అజీజ్ తదితరులు ఉన్నారు.

చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ సైన్సెస్‌ను సందర్శించిన విద్యార్థులు

విశాలాంధ్ర-తుళ్లూరు: తాడికొండ మండలం లాం గ్రామంలోని చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ సైన్సెస్ ను స్థానిక పిఎం శ్రీ కె వి ఆర్ జెడ్పి హైస్కూల్ విద్యార్థులు గురువారం సందర్శించారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మైక్రో బయాలజీ ల్యాబ్ లతో పాటు వివిధ మొక్కలకు సంబంధించిన విశేషాల గురించి తెలుసుకున్నారు. ఔషధ గుణాలు కలిగివున్న వివిధ రకాల మొక్కలు, టాబ్లెట్స్ తయారీ, డ్రగ్స్ పరీక్షా విధానం గురించి కూడా ఇన్స్టిట్యూట్ సందర్శన ద్వారా విద్యార్థులు తెలుసుకోగలిగారని జి శ్రీనివాసరావు తెలిపారు. సందర్శన ద్వారా విద్యార్థులకు విద్య, విజ్ఞాన సంబంధ మైన విషయాలతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఆయన చెప్పారు. ఫార్మసీ కళాశాల సందర్శనకు బస్సు సౌకర్యం కల్పించి సహకరించిన చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాల యాజమాన్యానికి హెచ్ఎం కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా కాళహస్తి సత్యన్నారాయణ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, పెదనందిపాడు ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీ, సత్య ఇన్వెస్టిగేషన్ అండ్ సెక్యూరిటీ సర్వీస్ మేనేజింగ్ డైరెక్టర్ కాళహస్తి సత్యన్నారాయణ జన్మదిన వేడుకలు స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న ఆయన కార్యాలయంలో గురువారం స్నేహితులు, శ్రేయోభిలాషుల నడుమ ఘనంగా జరిగాయి. కాళహస్తి సత్యన్నారాయణచే కేక్ కట్ చేయించి..కాళహస్తి సత్యన్నారాయణ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని వారు కోరారు. ఈ వేడుకల్లో చేబ్రోలు పారిశ్రామికవేత్త నరేంద్ర, రిటైర్డ్ ఐజిపి ఎ.రవిచంద్ర, ఇతర విశ్రాంత పోలీస్ అధికారులు పాల్గొన్నారు.